


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 119, పేజీలు - 08




ఆదివారం, అక్టోబర్ 5, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

# సుప్రీంకు చేరిన రిజర్వేషన్ల పంచాయతీ

- హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన వంగ గోపాల్ రెడ్డి
- ఈ నెల 6న విచారించనున్న జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం
- ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలకు మోగిన నగారా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల పంచాయతీ సుప్రీంకోర్టుకు చేరింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లులు పాస్ అయ్యాక, ఉత్తర్వులు సైతం జారీ చేసింది. అయితే తెలంగాణ హైకోర్టు స్థానిక ఎన్నికలపై ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 6న (సోమవారం నాడు) ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. సుప్రీంకోర్టు బీసీ రిజర్వేషన్ల పెంపు రిజర్వేషన్ల పరిమితిపై ఏ తీర్పు ఇస్తుందోనని తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రజల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

### బీసీ రిజర్వేషన్లతో లిమిట్ దాటిందని పిటిషన్లు..

మరోవైపు, బీసీ రిజర్వేషన్లపై మాధవరెడ్డి దాఖలు చేసిన మరో పిటిషన్‌పై కూడా తెలంగాణ హైకోర్టు అక్టోబర్ 8వ తేదీన తిరిగి విచారణ చేపట్టనుంది. రిజర్వేషన్ల పరిమితి పెంపు, బీసీ రిజర్వేషన్ల పెంపు అమలుపై తెలంగాణ హైకోర్టు, దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇస్తాయన్నది తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లకు ముందే ఉత్కంఠ రేపుతోంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు వేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాణి కుముదిని ఇటీవల ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు.

### 5 దశల్లో తెలంగాణలో స్థానిక ఎన్నికలు

తెలంగాణలో మొత్తం ఐదు దశల్లో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయి.

2లో..

# దేశం కోసం అవసరమైతే మేం సరిహద్దులు దాటుతాం

## - రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత ప్రజల రక్షణ, దేశ సమగ్రత కోసం ఎన్డీయే ప్రభుత్వం సరిహద్దులు దాటేందుకు కూడా సిద్ధంగా ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. దేశానికి ముప్పు వాటిల్లితే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకైనా వెనుకాడబోమని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా నిరూపించామని ఆయన అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ వైమానిక దాడులను కూడా ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. పహల్గామ్‌లో ఉగ్రవాదులు పౌరులను వారి మతం ఆధారంగా కాల్చి చంపారని, అయితే భారత్ మాత్రం మతం కోణంలో 'ఆపరేషన్ సిందూర్' చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని తెలిపారు. పాకిస్థాన్ లేదా పీవోకేలో ఏ సైనిక లేదా పౌర సంస్థలపైనా భారత్ దాడి చేయలేదని గుర్తు చేశారు.

2లో..

# భగ్గుమన్న విభేధాలు

## మంత్రి పొన్నంపై మాజీ ఎంపీ అంజన్ కుమార్ ఫైర్

- పార్టీలో పొన్నం ప్రభాకర్ కంటే తాను సీనియర్ నాయకుడినన్న అంజన్ కుమార్ యాదవ్
- జూబ్లీహిల్స్ టిక్కెట్ ఎవరికి అనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందని వ్యాఖ్య
- కాంగ్రెస్ పార్టీలో ఒకే కుటుంబం నుండి ఒకరికి మించి ప్రజాప్రతినిధులుగా ఉన్నారని వ్యాఖ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో పార్టీలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో ఢిల్లీ కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఫైర్ అయ్యారు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రిగా వ్యవహరిస్తున్న పొన్నం ప్రభాకర్ ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. బయటివారికి టిక్కెట్ కల్పించకూడదని

2లో..

# "ఆటో డ్రైవర్ల" సేవలో సీఎం చంద్రబాబు

## - ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున విడుదల

- 2.9 లక్షల మంది డ్రైవర్ల ఖాతాల్లో రూ.436 కోట్లు జమ చేసిన కూటమి ప్రభుత్వం
- ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహాలో ప్రత్యేక యాప్ తీసుకొస్తామని చంద్రబాబు ప్రకటన
- డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ
- గత ప్రభుత్వ హయాంలో రోడ్లు ధ్వంసం అయ్యాయని, తాము బాగుచేశామని వెల్లడి
- పేదల సంక్షేమ పథకాల్లోనూ డబ్బులు దోచుకున్నారని తీవ్ర విమర్శలు



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో గత పాలకులు సృష్టించిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని, అలాంటి దుష్టులు మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలకు మిగిలినవి కూడా పీకేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాంటి వారి పాలన రాష్ట్రానికి ఇక వద్దని, ప్రజలే వారిని తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం జరిగిన 'ఆటోడ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఆటో, మ్యాక్సీ క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్లను ఉద్దేశించి ప్రసంగించారు. పేదల సంక్షేమ పథకాల్లోనూ డబ్బులు దోచుకున్న వారు రాజకీయాలకు పనికిరారని, ప్రజలకు చెడు జరగకుండా కాపాడుకోవడమే నిజమైన పండుగని అన్నారు. అవే మనకు ఈ దసరా, దీపావళి పండుగల పాఠాలు. మనకు ఇక ఈ వైకుంఠపాళి వద్దు అని పేర్కొన్నారు. మీకు మంచి చేసిన కూటమి ప్రభుత్వం

2లో..

### ఆటో వెనుక కొటేషన్లు

# చదువుతా

## - లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు

2లో..



### కేసీఆర్ ప్రారంభించారనే

# ఆస్పత్రులు పూర్తి చేయట్లేదు

## - కాంగ్రెస్ పై హరీష్ రావు ఆరోపణలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆరోగ్య రంగంలో తెలంగాణను నిర్వీర్యం చేశారని ప్రభుత్వంపై హరీష్ రావు విరుచుకుపడ్డారు. ఎల్బీనగర్‌లో టిమ్స్ ఆస్పత్రి నిర్మాణాన్ని హరీష్ రావు పరిశీలించారు. వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆసుపత్రుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కేసీఆర్ హయాంలో ప్రారంభమైన నిర్మాణం ఇంకా సాగుతోందన్నారు. లేదంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. వందేళ్ల ముందు చూపు కేసీఆర్ ది అయితే, మంద బుద్ధి కాంగ్రెస్ పార్టీదన్నారు. రెండేళ్లుగా టిమ్స్ ఆసుపత్రులను పడావు పెట్టారని కేసీఆర్ మీద కక్షతో ఆసుపత్రులపై పగ పెంచుకోవడం దారుణమన్నారు. కరోనా తర్వాత వందేళ్ల ముందు చూపుతో హైద్రాబాద్ చుట్టూ నలువైపులా నాలుగు టిమ్స్ ఆసుపత్రులు నిర్మించాలని

2లో..

### ఇక మాట్లాడుకోవడాలు లేవు..

# లొంగిపోవడమే!

## - మావోయిస్టులకు తేల్చిచెప్పిన అమిత్ షా



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కరాఖండిగా తేల్చి చెప్పారు. ఆయుధాలు వీడి లొంగిపోవడం లేదా భద్రతా బలగాల కూంబింగ్ ఆపరేషన్లను ఎదుర్కోవడం మినహా వారికి మరో మార్గం లేదని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ పర్యటనలో ఉన్న ఆయన శనివారం ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు 2026 మార్చి 31వ తేదీని డెడ్‌లైన్‌గా నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. దసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు బస్తర్ వచ్చిన అమిత్ షా, జగదల్‌పూర్‌లో జరిగిన ఒక సభలో మాట్లాడారు. ఇటీవల మావోయిస్టులు చర్చలకు సిద్ధమంటూ కరపత్రాలు విడుదల చేసిన

2లో..

### 2 నెలల్లో ఉత్తర భాగం

# ఆర్ఆర్ఆర్ టెండర్ ప్రక్రియ

## - కోమటిరెడ్డి క్లారిటీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుందని తెలంగాణ రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడారు 2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు కు అంగీకరిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై

2లో..

### ఆర్టీసీ ప్రయాణీకులకు

# ఛార్జీల మోత

- ఆర్డినరీ బస్సుల్లో 3వ స్టాప్ వరకు రూ. 5 పెంపు
- 4 స్టాపుల తర్వాత ఛార్జీ రూ. 10 పెంపు
- డీలక్స్, ఏసీ బస్సుల్లో మొదటి స్టాప్ వరకు రూ. 5, రెండో స్టాప్ నుంచి రూ.10



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) బస్సు ఛార్జీలను సవరించనుంది. భాగ్యనగరం పరిధిలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలను పెంచాలని టీజీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. ఆర్డినరీ బస్సుల్లో మొదటి స్టాప్ నుంచి మూడు స్టాపుల వరకు ఛార్జీని రూ. 5, నాలుగు స్టాపుల తర్వాత ఛార్జీని రూ. 10 వరకు పెంచనున్నారు. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టాప్ వరకు రూ. 5, రెండో స్టాప్ నుంచి

2లో..

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

## - కాల్ సెంటర్ ఏర్పాటు చేసిన ఎన్నికల సంఘం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో తొలి రెండు దశల్లో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం ఐదు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మిగతా మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించబడతాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎన్నికల సమాచారం, ఫిర్యాదులు మరియు సంబంధిత అంశాలపై వివరాల కోసం 9240021456 నెంబర్‌కు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలియజేసింది.తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 565 జెడ్పీటీసీ స్థానాలకు, 5,749 ఎంపీటీసీ స్థానాలకు, 12,733 గ్రామ పంచాయతీలకు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ

2లో..

# సుప్రీంకు చేరిన రిజర్వేషన్ల పంచాయతీ

అనంతరం మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణి కుముదిని ఇటీవల ప్రకటించింది. బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో నంబర్ 9 విషయంలో ఏం జరుగుతుందో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడక తప్పదు. కానీ అక్టోబర్ 9న ఫస్ట్ ఫేజ్ ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. ఒకవేళ అప్పటివరకూ కోర్టులు ఎటూ తేల్చకపోతే ఎన్నికలు మరికొంత కాలం వాయిదా పడతాయా అనే చర్చ జరుగుతోంది. కోర్టు తీర్పు తరువాత ప్రభుత్వం దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది.

### తమిళనాడు తరహాలో రిజర్వేషన్ల పెంపు..

కాగా, బీసీ నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో రెండు రోజుల కిందట కీలకంగా సమావేశయ్యారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడంతో రాజ్యాంగ పరంగా, చట్టపరంగా తలెత్తే సమస్యలపై ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీనియర్ నేత వి. హనుమంతరావు సహా పలువురు బీసీ ప్రముఖులు సమావేశంలో పాల్గొని చర్చించారు. వ్యవహారం కోర్టుల వరకు వెళ్లడంతో న్యాయపరంగా సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా అమలు సాధ్యమని చర్చ జరిగింది. తమిళనాడు తరహాలో తెలంగాణలోనూ రిజర్వేషన్ల పెంపు అమలు సాధ్యమని కాంగ్రెస్ బీసీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. గవర్నర్ కు పంపిన బిల్లులు మూడు నెలల్లో ఆమోదం పొందకపోతే, వాటిని రాష్ట్ర ప్రభుత్వం చట్టంగా చేసుకునే వీలును గుర్తు చేశారు.

# "ఆటో డ్రైవర్ల" సేవలో సీఎం చంద్రబాబు

గురించి పది మందికి చెప్పండి అని సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం డ్రైవర్లకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది అర్హులైన డ్రైవర్ల బ్యాంకు ఖాతాల్లోకి రూ.436 కోట్లను నేరుగా జమ చేసినట్లు ప్రకటించారు. డబ్బులు ఖాతాలో పడ్డాయో లేదో చూసుకోవాలని ఆయన కోరగా, ఆటోడ్రైవర్లు తమ సెల్‌ఫోన్లలో వచ్చిన బ్యాంకు మెసేజ్‌లను చూపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఏ ఒక్కరికైనా సాంకేతిక కారణాలతో డబ్బు జమ కాకపోతే, అర్హతలను పరిశీలించి వెంటనే జమ చేస్తామని హామీ ఇచ్చారు.

### ఉబర్ తరహా యాప్.. సంక్షేమ బోర్డు

ఆటో డ్రైవర్ల కష్టాలను తీర్చేందుకు టెక్నాలజీని వినియోగిస్తామని చంద్రబాబు తెలిపారు. వారి కోసం ఉబర్ తరహాలో ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించి, బుకింగ్‌లు సులభంగా లభించేలా చూస్తామన్నారు. దీనికోసం ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ఆటో స్టాండుల వద్ద పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. డ్రైవర్ల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు 'ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు'ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. క్రమశిక్షణతో మెలిగి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా పర్యాటక రంగ అభివృద్ధికి సహకరించాలని డ్రైవర్లకు సూచించారు.

### గత పాలనపై విమర్శలు.. కూటమి పాలనపై ప్రశంసలు

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని, పాలన పూర్తిగా స్తంభించిపోయిందని చంద్రబాబు విమర్శించారు. రోడ్లన్నీ గుంతలమయంగా మారి, డ్రైవర్ల సంపాదనంతా రిపేర్లకే పోయేదని గుర్తుచేశారు. అన్యాయంగా జరిమానాలు వేసి వేధించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 16 నెలల్లోనే 23 వేల కిలోమీటర్ల రోడ్లను మరమ్మతులు చేసి, గుంతలు లేని రోడ్లను అందించామన్నారు. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూడా గత పాలకులు మూసివేశారని, తాము వాటిని పునఃప్రారంభించి రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో దశలవారీగా అన్ని వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని, ఇందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే రాష్ట్రం, కేంద్రంలో అభివృద్ధి సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

# భగ్గుమన్న విభేధాలు

వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు పట్ల పలువురు పార్టీ సీనియర్ నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, పొన్నం వ్యాఖ్యలపై స్పందించారు. పొన్నం ప్రభాకర్ కంటే తానే సీనియర్ నాయకుడు అని గుర్తు చేశారు. అదే సమయంలో జూబ్లీహిల్స్ టిక్కెట్ ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం నిర్ణయించాలని స్పష్టం చేశారు. పొన్నం ప్రభాకర్ ప్రకటనలు, టిక్కెట్ పై అధికారాన్ని స్వయంగా చూపించే ప్రయత్నం అని ఆయన విమర్శించారు. అంతే కాకుండా ఆయన కాంగ్రెస్ లోని కుటుంబాధిపత్య విధానాలను ప్రస్తావించారు. ప్రస్తుతం ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మావతి, కోమటిరెడ్డి సోదరులు, మల్లు భట్టివిక్రమార్క్, ఆయన అన్న మల్లు రవి వివేక్ మంత్రిగా, కుమారుడు ఎంపీగా, సోదరుడు ఎమ్మెల్యేగా ఉన్న విషయాలను ఉదాహరణలుగా చాటారు. ఈ పరిస్థితుల్లో తన కుమారుడు ఎంపీగా ఉన్నంత మాత్రాన తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఎందుకు ఇవ్వకూడదు?" అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ పార్టీని బలోపేతం చేయడానికి మహమూద్ అలీకి ఎమ్మెల్సీ పదవితో పాటు ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి పదవులు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే నాయిని నర్సింహారెడ్డికి కూడా ఎమ్మెల్సీ పదవితో హోంమంత్రి పొందారన్నారు. ఈయక పార్టీ అధిష్టానం త్వరలోనే అభ్యర్థిపై తుది నిర్ణయం తీసుకోనుందని సమాచారం. అయితే జూబ్లీహిల్స్ టికెట్ రేసులో ప్రధానంగా అంజన్ కుమార్ యాదవ్ తో పాటు నవీన్ యాదవ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఉన్నారు. మాజీ మంత్రి కంజర్ల లక్ష్మీనారాయణ కోడలు అయిన కంజర్ల విజయలక్ష్మి కూడా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ మహిళా అభ్యర్థికి టికెట్ ఇవ్వడంతో కాంగ్రెస్ కూడా మహిళా అభ్యర్థికే అవకాశం ఇవ్వాలని ఆమె కోరుతున్నారు.

# ఆటో వెనుక కొటేషన్లు చదువుతా

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో కూటమి సర్కార్ ఆటో డ్రైవర్లకు ఏడాదికి 15 వేలు సాయం అందించే ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని విజయవాడలో ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అందిస్తున్న సాయంపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ మాట్లాడారు.

ఇందులో నారా లోకేష్ ఆటో వెనుక కొటేషన్లపై చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇంట్లో ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆటో డ్రైవర్లు నవ్వుతూ పలకరిస్తారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి దేశ రాజకీయాలన్నీ ఆటో డ్రైవర్లే చర్చిస్తుంటారన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసుకుని చైతన్యరథంపై పర్యటించారని గుర్తుచేసుకున్నారు. ఆటోల వెనుక ఉన్న కొటేషన్లు చదువుతూ ఉంటా కొటేషన్లు చూస్తుంటే, వారి మనస్సు ఏంటో అర్థమవుతోందని లోకేష్ వ్యాఖ్యానించారు. ఆటో డ్రైవర్లు ఆటోలో ఏ వస్తువు మరచిపోయినా పోలీసులకు ఇస్తారని, ఎన్ని సమస్యలు ఉన్నా నవ్వుతూ ఆదరిస్తారని లోకేష్ వారికి కితాబిచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని రకాల ఛార్జీలు వేసి డ్రైవర్లపై భారం మోపారని, కూటమి ప్రభుత్వం రాగానే గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించామని లోకేష్ తెలిపారు. రూ.2 వేల కోట్లు ఖర్చుపెట్టి రోడ్లపై గుంతలకు మరమ్మతులు చేశామని తెలిపారు. ఇప్పుడు ఏడాదికి రూ.15 వేలు సాయం అందించే పథకాన్ని కూడా వారి కోసం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# ఆర్టీసీ ప్రయాణీకులకు ఛార్జీల మోత

రూ.10 వరకు ఛార్జీలను పెంచాలని సంస్థ నిర్ణయించింది. పెరిగిన ధరలు అక్టోబర్ 6వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం విదితమే.

హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల డీజిల్ బస్సుల స్థానంలో రాబోయే రెండేళ్లలో 2,800 ఎలక్ట్రిక్ బస్సులను దశల వారీగా ప్రవేశపెట్టాలని సంస్థ భావిస్తోంది. ఇందుకోసం మరో పది డిపోలను అదనంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం 10 ఛార్జింగ్ స్టేషన్లు అవసరమవుతాయని అధికారులు చెబుతున్నారు. డిపోలు, ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, వాటి నిర్వహణ కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ఛార్జీలను సవరించాల్సి వస్తోందని, ఇందుకు ప్రజలు సహకరించాలని టీజీఎస్‌ఆర్టీసీ ఒక ప్రకటనలో తెలిపింది.

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

ఎన్నికలకు అక్టోబర్ 23న తొలి విడత, అక్టోబర్ 27న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న పోలింగ్ ఉంటుంది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఏ విడత ఫలితాలను అదే రోజు ప్రకటిస్తారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎన్నికల సంఘం వెల్లడించింది.

# కేసీఆర్ ప్రారంభించారనే ఆస్పత్రులు పూర్తి చేయట్లేదు

కేసీఆర్ తలపెట్టారని, టిమ్స్ లతో పాటు, నిమ్స్ రెండు వేల పడకల ఆసుపత్రి నిర్మించాలని శంకుస్థాపన చేశారన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు పని చేసినా నిజాం కాలంలో కట్టిన గాంధీ, ఉస్మానియా, కింగ్ కోఠి ఆసుపత్రులే ఉన్నాయని అందుకే పనులు ప్రారంభించిన కేసీఆర్ దాదాపుగా పూర్తి చేశారన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు ముందుకు పోవడం లేదు, భూసేకరణ, టెండర్లు, డిజైన్లు పూర్తి చేసింది, నిధులు ఇచ్చింది. సెల్లార్ తో కలుపుకొని 6 అంతస్తుల భవనం ఎల్బీ నగర్ టిమ్స్ పనులను బిఆర్ఎస్ పూర్తి చేసింది. కానీ అప్పటి నుండి రెండేళ్లలో 5 అంతస్తులు మాత్రమే పూర్తి చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉండి ఉంటే ఆసుపత్రి పనులు ప్రారంభమై, ప్రజలకు సేవలు అందించేందన్నారు. మేము మహేశ్వరం నియోజకవర్గంలో రంగారెడ్డి జిల్లా మెడికల్ కాలేజీ శాంక్షన్ చేస్తే, జీవో జారీ చేస్తే, దాన్ని రద్దు చేసారు. శంకుస్థాపన చేసిన కాలేజీని రద్దు చేసి, టిమ్స్ ఎల్బీ నగర్ లో విలీనం చేశారన్నారు. వరంగల్ హెల్త్ సిటీ, హైదరాబాద్ టిమ్స్ ఆసుపత్రులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. బస్తీ దవాఖానలను ఆపేశారని, జూబ్లీహిల్స్ ప్రజలకు ఏం చెబుతారని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు, బతుకమ్మ చీరెలు ఆపేశారు, కేసీఆర్ ప్రారంభించిన పథకాలను ఆపడం తప్ప, మీరు చేస్తున్నదేం లేదన్నారు.

### హరీష్ కు కాంగ్రెస్ కౌంటర్

జూబ్లీహిల్స్ ఎన్నికల వచ్చే సరికి హరీష్ రావు కు సమస్యలు గుర్తుకు వచ్చాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. నగర ప్రజలను పక్కదారి పట్టించడానికి ఆయన హడావిడి మొదలు పెట్టాడని మండిపడ్డారు. కొత్త పేట టిమ్స్ హాస్పిటల్ దగ్గర హరీష్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు షో చేశారని హాస్పిటల్ నిర్మాణం జరగడం లేదని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు, పదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రులను ఎందుకు నిర్మించలేదో హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. అధికారం పోవడానికి యేడాది ముందు టిమ్స్ హాస్పిటల్స్ కు టెండర్లు పిలిచారు, మా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వీటిని నిర్మాణంపైన ప్రత్యేక దృష్టి సారించారు, అన్ని ఆస్పత్రుల నిర్మాణం దాదాపుగా 90 శాతం పూర్తైందన్నారు. సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ హంగులతో పాటు అత్యాధునిక వైద్య పరికరాలు,ఆధునిక ఆపరేషన్ థియేటర్లను నిర్మిస్తున్నామని, విదేశాల నుంచి వైద్య పరికరాలు రావాల్సి ఉండటం వల్ల ప్రారంభోత్సవానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. పేరు కోసం ఆదరాబాదరా గా ఆస్పత్రులను ప్రారంభించాలనుకోవడం లేదని ఉస్మానియా ఆస్పత్రి వరదల్లో మునిగిపోయినా కనీసం పట్టించుకోలేదు, మా ముఖ్యమంత్రి గోషా మహల్ అత్యాధునిక సౌకర్యాలతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టు సంస్థ ఇప్పటికే నిర్మాణ పనులు మొదలు పెట్టిందని గుర్తు చేశారు. ప్రభుత్వాస్పత్రులను పదేళ్ల పాటు గాలికి వదిలేసి ఇప్పుడు హరీష్ రావు మాకు పాఠాలు చెపుతున్నాడని హరీష్ రావు, కేటీఆర్ ఎన్ని కుప్పి గంతులు వేసినా జూబ్లీహిల్స్ ప్రజలు పట్టించుకోరని ఆది శ్రీనివాస్ అన్నారు.

# ఇక మాట్లాడుకోవడాలు లేవు..

నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "దేశంలోనే అత్యుత్తమ పునరావాస విధానం అమలులో ఉంది. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం దాదాపు 5 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. చర్చల్లో మాట్లాడుకోవాల్సింది ఇంకేం మిగిలుంది?" అని అమిత్ షా ప్రశ్నించారు. దారి తప్పిన మావోయిస్టులను తిరిగి జనజీవన స్రవంతిలోకి రప్పించేందుకు గ్రామస్తులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికే 4.40 లక్షల కోట్ల రూపాయలు విడుదల చేశామని, దీని ఫలితంగా కొత్త పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు ఏర్పాటయ్యాయని వివరించారు. నక్సల్ హింస బాధితుల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 15,000 ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు సత్ఫలితాలనిస్తున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. గడిచిన నెలలోనే 500 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు. ఏదైనా గ్రామం నక్సల్ రహితంగా మారితే, దాని అభివృద్ధికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయలు విడుదల చేస్తుందని హామీ ఇచ్చారు. అధికారిక లెక్కల ప్రకారం, గత 13 నెలల్లో భద్రతా బలగాలు జరిపిన ఆపరేషన్లలో 305 మంది మావోయిస్టులు హతమవగా, 1,177 మంది అరెస్ట్ అయ్యారు. మొత్తం 985 మంది లొంగిపోయారు. ఒక్క బీజాపూర్ జిల్లాలోనే ఈ ఏడాది 410 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.

## 2 నెలల్లో ఉత్తర భాగం

# ఆర్ఆర్ఆర్ టెండర్ ప్రక్రియ

మండిపడ్డారు.

### భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లు

తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు. 4లేన్ల ఆర్ఆర్ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.

### సంగారెడ్డి నుండి చౌటుప్పల్ వరకు161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్

సంగారెడ్డి నుండి నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, జగదేవపూర్ వయా భువనగిరి, చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు.

### దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఆందోళన వద్దు

దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. "నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా" అంటూ త్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో, సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు.

### ఆర్ఆర్ఆర్ కోసం రూ.45 వేల కోట్లు..

రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ, నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన, ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల ఓఆర్ఆర్ ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారనీ, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు.

వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలే,రేషన్ కార్డు ఇయ్యలే, సన్న బియ్యం ఇయ్యలే, ఇంటికి ఉచిత కరెంట్ ఇయ్యలే కానీ లక్షల కోట్లు అప్పులు మాత్రం చేసారని ఎద్దేవా చేశారు. నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తని తన పేరు చెప్పి గౌరెల్లి – భద్రాచలం హైవే, ఎల్బీనగర్ – మల్కాపురం రోడ్డు జీవో ఇచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్ – విజయవాడ హైవే 8లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభం అవుతాయని మరోమారు స్పష్టం చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ, రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం, పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదన్నారు మంత్రి కోమటి రెడ్డి.

# బ్రేకులు ఫెయిలయి కార్లను ఢీకొన్న కంటైనర్

**రంగారెడ్డి** బ్రెక్ ఫెయిల్ కావడంతో పక్కనే ఉన్న రహదారి రేలింగ్ ను మరో రెండు కార్లను డికొట్టి పక్కనే ఉన్న కంపౌండ్ వాల్ లోకి కంటైనర్ దూసుకెళ్లింది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దిశ సంఘటనా స్థలంలో చోటు చేసుకుంది. ఘటనా స్థలంలో హోటల్స్ ఉండడంతో జనాల రాకపోకలు కొనసాగుతాయి.

అయితే, కంటైనర్ ఆగిపోవడంలో పెను ప్రమాదం తప్పింది. గచ్చిబౌలి వెళ్ళేందు బస్సుల కొసం అక్కడే వేచిచూస్తున్న జనాలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. ప్రమాదానికి కారకుడైన కంటెనర్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం సేవించి కంటెనర్ నడుపుతున్నాడా? లేదంటే బ్రెక్ ఫేల్యూర్ కావడంతో ప్రమాదం జరిగిందా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

# కల్తీ మద్యం తయారీ గుట్టు రట్టు

**అన్నమయ్య** ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ వ్యవహారం బయటపడింది. విజయవాడ, విశాఖ, తమిళనాడుకు చెందిన తొమ్మిది మంది ముఠాగా ఏర్పడి, ఓ భవనంలో కల్తీ మద్యం తయారు చేస్తున్నారు. స్పిరిట్, కెమికల్స్తో మద్యం తయారు చేసి బ్రాండెడ్ సీసాల్లో నింపి, పాల వ్యాన్లో బెల్టు షాపులకు తరలిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి రూ.1.75 కోట్ల విలువైన మద్యాన్ని సీజ్ చేసి 9 మందిని అరెస్ట్ చేశారు.

# అడ్డదిడ్డంగా హోర్డింగులు

## బాధ్యతలేని వ్యవహారాలు.

### ప్రమాదాలు జరుగుతాయనే ఆలోచన లేదు



**హైదరాబాద్** షేక్ పేట ఫ్లైఓవర్ కింద పాదచారులు రోడ్డు దాటడానికి ఉన్న మార్గాన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ హోర్డింగులతో మూసివేసారు. ఇక్కడి నుంచి రోడ్డు దాటే వెళ్లి అవకాశం లేకపోతే.. యూటర్న్ నుంచి తిరిగి రావాలంటే కనీసం అర కిలోమీటర్ దూరం ఉంటుంది.పోలీసులు, మునిసిపల్ అధికారులు వీటిమీద దృష్టి సారించడంలేదు.

# కొండపూర్లో దాదాపు రూ. 3600కోట్ల

## ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

### 36 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తోగించిన హైడ్రా

**హైదరాబాద్** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్లో దాదాపు రూ.3600 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని ఉంది. ఆ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును హైడ్రా చేపట్టింది. అందులో తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించిన హైడ్రా. భారీ బందోబస్తు మధ్య అక్కడ షెడ్డులను తొలగించిన హైడ్రా. ప్రభుత్వ భూమి చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు పెట్టారు.

## తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో

# భారీ డ్రగ్స్ పట్టివేత




**సంగారెడ్డి** తెలంగాణ – కర్ణాటక అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు సంగారెడ్డి జిల్లా మద్గి గ్రామ శివారు ఎక్సైజ్ అధికారులు అక్రమంగా తరలిస్తున్న 46 కిలోల నైట్రోజెఫమ్ మత్తు పదార్థాలను గోవా నుండి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్స్ బస్సులో స్వాధీనం చేసుకున్నారు. గుల్బర్గాలో ఓ వ్యక్తి బస్సులో వేశాడని వాటిని హైదరాబాద్‌లో తీసుకుంటారని డ్రైవర్ పోలీసులకు తెలిపారు. వీటి విలువ రూ. 73,12,50 ఉంటుందని అంచనా. డ్రైవర్‌ను అరెస్టు చేసి బస్సును స్వాధీనం చేసుకున్నారు.

# విజయనగరం జిల్లాలో భారీ వర్షాలు

## పోటెత్తిన వాగులు, వంకలు

**విజయనగరం** ఉమ్మడి విజయనగరం జిల్లాలో నిన్నటి నుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి నదులు, వాగులు, వంకలు పోటెత్తాయి.కొన్నిచోట్ల కాలువలు, చెరువులకు గండ్లు పడ్డాయి. లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు నీట మునిగాయి. ప్రధానం గా పత్తి, మొక్కజొన్న, వరి పంటల కు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. విద్యుత్ శాఖపైనా తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో వందల ఎకరాల్లో వరి, అరటి, కూరగాయ పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా.

# అక్రమ బర్మావాసులను పంపించాలి

**రంగారెడ్డి** బాలాపూర్ ప్రాంతంలో బర్మావాసులు నివసిస్తున్నారు. రిఫ్యూజీ అంటే వేరే దేశం నుండి వలస వచ్చి భారత దేశం లో జన జీవనం కొనసాగించటం. వారికి భారత దేశ ఆధార్ కార్డ్ , ఓటరు కార్డ్ లు వుండకుడదు. వాటిని వారు అక్రమంగా పొందితే భారత దేశ సంస్కృతి ప్రకారం నేరస్తులు అవుతారు. వారికి కోవా సంస్థ అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నది. వారు భారత దేశం లోని బాలాపూర్ ప్రాంతంలో దాదాపు నాలుగు వేల నుండి ఆరు వేల వరకు ఉంటున్నట్లు సమాచారం.

వారు పని చేసుకొని లేదా కూరగాయలు అమ్ముకొని తమ జీవనం కోన సాగించాలి. వారు ఇక్కడ ఎలాంటి ఆస్తులు కొనటం గానీ అమ్మటం కానీ కొనసాగించరాదు. దీనికి విరుద్ధంగా కొందరు బర్మా దేశం నుండి అక్రమంగా వలస వచ్చి కలకత్తా నుండి హైదరాబాద్ చేరుకొని ద్విచక్ర వాహనం చెల్లుబాటు అయిన వాటిని కొనుగోలు చేసి వాటిని కచ్ర రిక్షా మార్చి రాత్రిళు ళ తిరుగుతూ వస్తున్నారు. ఈ మధ్య కాలం లో కొన్ని ద్వి చక్ర వాహనాలు మాయం అవ్వటం జరిగింది కానీ అధికారులు బర్మా వాసుల పై దృష్టి సారించడం లేదు .వారు ఇదే అదను చూసుకొని అక్రమాలకు పాల్పడుతూ ఉన్నట్లు సమాచారం. వారు ఉన్న ప్రదేశంలో ఎవ్వరు పోలేరు అలాంటి పరిస్తులు ఉన్నాయి అలాగే వీరిలో ఐఎస్ఐ ఏజెంట్లు ఉండటం కూడా జరిగింది. నిందితులను అరెస్ట్ కూడా చేయటం జరిగింది . కొందరు ఆధార్చ, ఓటర్ కార్డు పొందటం తో వారి పై కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కుంటరలించారు. ఈ మధ్య కాలం లో మహేశ్వరం ఎమ్మెల్యే గా పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి అందేలా శ్రీరాములు ఆఫీస్ పరిసర ప్రాంతంలో ఇద్దరు బైక్ కం రిక్షా లు వేసుకొని అనుమానాస్పదంగా తచ్చాడుతూ ఉండటంతో స్థానికులు పట్టుకొని మీర్పేట పోలీసులకు అప్పగించారు. ఆయన స్వయంగా బాలాపూర్ రోహిన్యా కాలనీ చేరుకొని ధర్నా చేశారు. వారిని ఇక్కడి నుండి వెళ్లగొట్టాలి లేకుంటే చాలా క్లిష్ట పరిణామాలు జరుగుతాయి అని అన్నారు ఇప్పటి అయిన అధికారులు వారు వాడే వాహనాలను సీజ్ చేసి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలిని శ్రీరాములు డిమాండ్ చేసారు.

# పండుగలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపు ప్రజలందరినీ పండుగలు పేరుతో మతం మత్తులో ముంచితేలిస్తున్నాయి. సహజంగా దేశంలో ప్రజలకు దైవభక్తి ఎక్కువ. దీనిని ఆసరాగా చేసుకుని భారత రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేసిన పాలకులు, ఆ ప్రమాణాలను, రాజ్యాంగ లక్ష్యాలను పక్కన బెట్టి, సెక్యులర్ అనే భావన పాటించకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మత క్రతువుల్లో పాల్గొంటూ, ప్రజలను కూడా వీటిలో భాగస్వామ్యం చేయడం జరుగుతున్నది. దీంతో దేశం లో తాండవిస్తున్న నిరుద్యోగం, అధిక ధరలు, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, మానవ అభివృద్ధి వంటి అంశాలు పక్కదోవపట్టిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. ప్రజలు కూడా ఇటువంటి అంశాలను సీరియస్‌గా ఆలోచించకుండా పండుగలు జరుపుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఈ మతమైకంలో వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోలేకపోవడం బాధాకరం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా, నేటికీ మన అక్షరాస్యత 74% శాతంగా ఉంది. ఇది కూడా కేవలం సంతకాలు చేసిన వారిని కలుపుకుంటే... లేదంటే అరవై శాతంలోపే... దీని వల్ల ప్రజల్లో చైతన్యం, అవగాహన లేకపోవడం వల్ల అసలు సమస్యలు, దేశంలో తాండవిస్తున్న నిరుద్యోగం, అధిక ధరలు వంటి అంశాలు అర్థం చేసుకోలేకపోవడంతో పాలకులుచెప్పే మాటల గారడీలో పడిపోతున్నారు. అందుచేతనే వారి జీవితాలు అన్ని రకాలుగా అంతంత మాత్రంగానే ఉన్నాయి. నేటికీ దాదాపు సగం జనాభా ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ పథకం, సంక్షేమ పథకాలు, ఉచిత పథకాల మీదే ఆధారపడి జీవిస్తున్నారు. %గా్శ్రీంశ =ముం% – నాగపూర్‌ను ముంచెత్తిన బౌద్ధ సంద్రం ప్రపంచంలో ఎక్కడా లేని వివిధ రకాల పండుగలు దేశంలో ఉన్నాయి. పూర్వం కాలంలో ఆ పండుగ కార్యక్రమాలు జరుపుకుని, వారి దైనందిన జీవితంలో మునిగిపోయేవారు. కానీ నేడు పండుగలను 'పెద్ద పెద్ద ఈవెంట్స్' లాగా ప్రభుత్వాలే జరపటం ఆశ్చర్యం వేస్తుంది. పుష్కరాలు అని, పౌర్ణమి అని, ఉత్సవాలు అని భారీ ఎత్తున, రోజులు తరబడి చేయడం జరుగుతుంది. కోట్ల మొత్తంలో ప్రభుత్వాలు ఖర్చు చేసి, భారీ ఎత్తున ప్రజల నుంచి ఆదాయం సమకూర్చుకోవడం జరుగుతుంది. అనగా భక్తిని 'వ్యాపారం' గా మార్చివేసారు. ప్రజలు నుంచి కొన్ని కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. కొంగొత్త ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ కొనుగోలు దేవస్థానాలు, ట్రస్టులు, ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు భారీగా ఆర్థికంగా బలపడుతున్న పరిస్థితి. నేటి ప్రభుత్వాలు ప్రజలకు కావలసిన విద్య, వైద్యం, కనీస అవసరాలు తీర్చడం మానేసి, ప్రజలను మభ్యపెట్టే మత క్రతువుల్లో పాల్గొనేటట్లు ప్రోత్సాహిస్తున్నాయి. అసలు ఈ ఆధునిక కాలంలో ప్రపంచ దేశాలతో పోలిస్తే వివిధ రంగాల్లో అనగా అక్షరాస్యత, ఆరోగ్యం, ఉద్యోగ, ఉపాధి విషయంలో, సంతోష సూచిలో, మానవ అభివృద్ధి సూచికల్లో మనం ఎక్కడ ఉన్నాం అని ప్రశ్నించుకుని ప్రభుత్వాలు పనిచేయాలి. కొంతమంది చేతిలోనే దేశసంపద కేంద్రీకృతమై, కొద్దిమంది బిలియనీర్ల సంపద పెరుగుదలచూసి దేశం త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుంది అని మురిసి పోవడం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఎందుచేతనంటే దాదాపు సగం జనాభా ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత, సంక్షేమ పథకాలతోనే జీవితాలు గడుపుతున్నారు. ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి దేశాలను దృష్టిలో ఉంచుకుని మన దేశాన్ని నడిపించాలి. వలసలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి. అవినీతిని నిర్మూలించాలి. దక్షిణ కొరియా, జపాన్, చైనా, క్యూబా వంటి దేశాలు ఉత్పత్తి రంగంలో ఎలా అభివృద్ధి చెందుతున్నయో చూసి దేశంలో అమలు చేయాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీటవేయాలి. శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి. 'ఆత్మనిర్భర్ భారత్, మేక్ఇన్ ఇండియా' అనే కార్యక్రమాలు మొదలు పెట్టి దాదాపు దశాబ్దం కాలం గడిచినా ఏ మేరకు ఆ లక్ష్యం చేరేమో ఈ ప్రభుత్వాలు పునఃసమీక్ష చేసారా! ఇటువంటి అంశాలపై దృష్టి సారించడం మానివేసి, కేవలం మత క్రతువులకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తే ఎలా! ఎప్పటికి మన దేశం 'వికసిత భారత్' అవుతుంది...!? ప్రపంచ దేశాలు అన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దూసుకుపోతుంటే మన విద్యాలయాల్లో తిరిగి వాస్తు, జ్యోతిష్యం, మతపరమైన అంశాలు వంటివి ప్రవేశపెడుతుంటే, ఇక మన విద్యార్థులు అంతర్జాతీయ విద్యార్థిగా ఎలా మారతాడో ప్రభుత్వాలు చెప్పాలి. ఇకనైనా ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు విడనాడాలి. ప్రజల తలసరి ఆదాయం పెరగడానికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి తగు చర్యలు తీసుకోవాలి. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు స్వస్తి పలకాలి. ప్రభుత్వాలు ఇకనైనా పటిష్ట చర్యలు తీసుకోవాలి. అప్పుడు మాత్రమే నిజమైన వికసిత భారత్‌గా ఉంటుంది.

# దారి తప్పిన బాల్యం...

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కూకట్‌పల్లి మైనర్ బాలిక సహస్ర హత్య కేసు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల విచారణలో ఈ హత్య కేసుకు సంబంధించిన కొన్ని నివ్వెరపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. 14 ఏళ్ల బాలుడు క్రికెట్ బ్యాట్ కోసం సహస్రను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. పదవ తరగతి కూడా పూర్తికాని 14 ఏళ్ల బాలుడు 11 ఏళ్ళ అమ్మాయిని అతి కిరాతకంగా హత్య చేయడం ఏంటి? ఇంతటి దారుణానికి ఒడిగట్టడానికి గల కారణాలేంటనే ప్రశ్నలు అందరి మదిలో తలెత్తుతున్నాయి. బాలుడు క్రికెట్ బ్యాట్ దొంగతనం కోసం పక్కా ప్రణాళికతో అవసరమైతే హత్య చేయడానికైనా వెనకాడకూడదన్న ఉద్దేశంతో ముందుగానే తన ప్రణాళికను స్క్రిప్ట్ రూపంలో రాసుకుని దొంగతనానికి పాల్పడిన సంఘటన ప్రతి ఒక్కరికి ఆశ్చర్యం కలిగించేలా చేసింది. 14 ఏళ్ల బాలుడికి స్క్రిప్ట్ రాసుకుని దొంగతనం చేయాలనే ఆలోచన ఎక్కడి నుండి వచ్చింది అంటే ఇది క్రైమ్ సంబంధిత వీడియోల ప్రభావమే అని చెప్పాలి. అంతే తప్ప ఏ తల్లిదండ్రులు ఇలాంటి దారుణాలు చేయమని తమ పిల్లలకు చెప్పరు. మరి క్రైమ్ సంబంధించిన వీడియోలు యూట్యూబ్‌లో లభ్యమవుతున్నాయంటే తప్పు ఎవరిది అనే విషయంపై కూడా చర్చించాల్సిన అవసరం ఉంది. గతంలో క్రైమ్‌కి సంబంధించిన సినిమాలు కట్టడి చేయాలని విమర్శలు వెల్లువెత్తాయి. కానీ అందుకు సెన్సార్ బోర్డు చర్యలను సమర్థించుకుంటూ మానవ సమాజంలో నేరాలపై అవగాహన తీసుకురావడానికి మాత్రమే ఇలాంటి చిత్రాలు తయారు చేస్తున్నామని సమాధానమిచ్చారు. అంతేకాకుండా మంచి సినిమాలతో పాటు, క్రైమ్ సంబంధిత సినిమాలు కూడా చేస్తుంటే మరి మంచి సినిమాల ద్వారా ఎందుకు ప్రభావితం కావడంలేదన్న విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు. ఏది ఏమైనా క్రైమ్ సంబంధిత వీడియోలు కట్టడి చేయడం ద్వారానే ఇలాంటి దుశ్చర్యల కట్టడి సాధ్యమనేది ముమ్మాటికీ నిజం. మొబైల్ ఫోన్ ఇప్పటి పిల్లల జీవితంలో భాగం అయిపోయింది. పెద్దలకు మాత్రమే కాకుండా పిల్లలు కూడా మొబైల్ ఫోన్‌కి వ్యసనపరులుగా మారుతున్నారు. ప్రస్తుతం భార్యాభర్తలిద్దరూ పని చేయనిదే ఇల్లు గడవని పరిస్థితి. ఈ హడావుడి బతుకుల్లో పిల్లలు ఏం చేస్తున్నారో పట్టించుకునే తీరిక, ఓపిక తల్లిదండ్రులకు ఉండట్లేదు. మరికొందరి తల్లిదండ్రులు తమ పిల్లలకు స్మార్ట్‌ఫోన్లు మొదలు అడిగిందల్లా కొనిచ్చి అతి గారాబం చేస్తున్నారు. గత సంవత్సరం నంద్యాల జిల్లాలో తొమ్మిదేళ్ల బాలికపై ముగ్గురు అబ్బాయిలు అత్యాచారం చేసి, ఆపై ఆమెను హత్య చేశారు. ఇంటర్నెట్‌లో అశ్లీల వీడియోలు చూసే ఉత్సాహంలో తాము ఈ నేరానికి పాల్పడ్డామని వారు చెప్పారు.

ఆడుతూ పాడుతూ చదువుకోవాల్సిన పిల్లల్లో దుష్ట ప్రవృత్తి ప్రబలంగా ఉందనేది అక్షర సత్యం, కానీ ఆ పాపం ఎవరిది తల్లిదండ్రులదే. ఎన్‌సీఆర్‌బీ లెక్కల ప్రకారం 2016లో దేశవ్యాప్తంగా ఆయా నేరాల్లో పట్టుబడిన మైనర్లు 32.5శాతం మంది ఉండగా 2022 నాటికి పట్టుబడిన మైనర్ల సంఖ్య దాదాపు యాభై శాతానికి పెరిగింది. ఒక్క ఢిల్లీలోనే హత్యలతో ప్రమేయం ఉన్న మైనర్ల సంఖ్య 2014–24 మధ్య 8. 7 శాతం నుంచి 26. 78 శాతానికి పెరిగిందంటే రాబోవు రోజుల్లో దేశ భవిష్యత్తు ఎలా ఉంటుందోనని ఆందోళన చెందాల్సిన పరిస్థితి. ఈ అంశాలపై విస్తృత చర్చ జరిగితేనే మార్పు కొంతమేరకు సాధ్యం అనే విషయాన్ని పాలకులు, తల్లిదండ్రులు, సభ్య సమాజం గమనించి అందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఉపక్రమించాలి.

# అలుపెరుగని కమ్యూనిస్టు యోధుడు

యజుర్వేద శాఖీయులు అయినపేరేప వంశజులు శ్రీకాకుళానికి ఇరవై కిలోమీటర్ల దూరంలోని పేరేప గ్రామ పరిసరాలలో పురోహితులుగా కాక, దేవాలయ ప్రతిష్ఠలు, కళ్యాణాలు చేయించే వేద పండితులుగా పేరెన్నిక గన్నారు. అలాంటి సనాతన వైదిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి, పక్కా కమ్యూనిస్టుగా పేరొందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు పేరేప మృత్యుంజయుడు. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆ త్యాగమూర్తి జయంతి సందర్భంగా, లభ్యం అవుతున్న సమాచారం ఆధారంగా గుర్తు చేసుకునే చిరు ప్రయత్నం. పేరేప మృత్యుంజయుడు (అక్టోబర్ 5, 1914 – మే 16, 1950) భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో పేరేప వెంకట సుబ్బయ్య, మహా లక్ష్మిలకు 1914, అక్టోబర్ 5 న జన్మించారు. ఆచంటలో మాధ్యమిక పాఠశాల చదువయ్యాక ధవళేశ్వరం వెళ్లి మేనమామ మొక్కపాటి శేషయ్య ఇంట్లో ఉంటూ రాజమండ్రి ప్రభుత్వ మోడల్ సెకండరీ స్కూలులో చదివి, చదువయ్యాక (1933– 34లో) పి.డబ్ల్యు.డిలో రోజు కూలికి మేస్త్రీగా పని చేశారు. 1925 ప్రాంతంలో భానుమతి (1917)ని వివాహ మాడారు. 1936 లో నెక్కంటి నరసింహారావు, మీరా లతో పాటు కమ్యూనిస్టు పార్టీ సభ్యులయ్యారు. బస్సు డ్రైవరుగా పనిచేస్తున్న మీరాతో పాటు బస్సు కార్మికులను సంఘటిత పరచే కార్యక్రమం చేపట్టారు. 1941–42 ప్రాంతంలో యంవియన్ కపర్దిని కూడా మోటారు కార్మిక సంఘ నిర్మాణంలో పాల్గొనేందుకు ప్రోత్సహించారు. 1937–39 కాలంలో కాళీపట్నం రైతుల పోరాటానికి నాయకత్వం వహించిన అల్లూరి సత్య నారాయణ రాజు, ఉద్దరాజు రామం లతో కలిశారు. 1940–42 కాలంలో చినమల్లం గ్రామం వద్ద 60– 70 మంది పార్టీ కార్యకర్తలకు మృత్యుం జయుడు ప్రిన్సిపాలుగా నిర్వహించిన శిక్షణా శిబిరంలో సైద్ధాంతిక శిక్షణతో బాటు, ఇందుకూరి సుబ్బరాజు ఆధ్వర్యంలో కొంత మిలటరీ శిక్షణ కూడా యిచ్చారు. మృత్యుం జయుడు...వ్యవసాయ కూలీలతో ఆచంట నుంచి నరసాపురం తహశీల్దారు కార్యాలయానికి 1940లో ఆకలి యాత్ర నిర్వహించారు. 1940–42 మధ్య కొంత కాలం ఆయన జిల్లా పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. ఏలూరులో జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచి వారు ఆయనను అరెస్టు చేసి, స్థానిక జిల్లా సబ్ జైలులో 15 రోజులు రిమాండులో వుంచారు. 1944 – 45లో జైలు నుంచి విడుదల అయినాక పాలకొల్లులో కాపురం పెట్టారు. నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా వుంటూ, జిల్లా ప్రజానాట్య మండలి ఆర్గనైజరుగా ఉన్నారు. అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామ మూర్తి, చలం మొదలగు కళాకారులను ప్రజానాట్య మండలిలోకి తెచ్చింది మృత్యుంజయుడే. నెక్కల పూడి సుబ్బాయమ్మ గారితో కలిసి అన్నా చెల్లెలు పాట (బెంగాలులో కరువు) వేదికల మీద పాడే వారు. చావుకు వెరవకురా అన్న పాట తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండే వారని చంద్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ తదితరులు చెపుతుండే వారు. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య లతో పాటు, ప్రత్యేకంగా తెలంగాణ పోరాటానికి సహాయం కూడ గట్టడానికి పి.సి.జోషి, పుచ్చలపల్లి సుందరయ్యలు వచ్చి ఆయనతో చర్చలు జరిపారు. మృత్యుంజయుడు నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా, జిల్లా ప్రజానాట్య మండలి ఆర్గనైజరుగా వున్నారు. రెండవ ప్రపంచ యుద్ధపు చివరి రోజుల్లో బెంగాల్ లో భీకరమైన కరువు, తెలంగాణ రైతాంగ పోరాటం నేపథ్యంలో నిత్యావసర వస్తువుల కటకట, దొంగ నిల్వలు, దొంగ రవాణా నివారణకు కృషి చేస్తూ, ఆకలి యాత్రలు నిర్వహించారు. బెంగాలు కరువు, తెలంగాణ పోరాటం గురించి అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామమూర్తి, చలం మొదలగు కళాకారులతో కలిసి, ప్రజానాట్య మండలి ప్రదర్శనలు ఇచ్చేవారు. నెక్కల పూడి సుబ్బాయమ్మతో కలిసి "అన్నా చెల్లెలు" పాట (బెంగాలులో కరువుకు సం బంధించి) వేదికల మీద పాడే వారు. "చావుకు వెరవ కురా" అన్న పాట వేదికల నుంచి గంభీర స్వరంతో పాడడమే కాక, తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండే వారని చంద్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ చెప్పేవారు. నిజంగా జీవితంలో కూడా ఆయన "చావుకి వెరవని" వ్యక్తి. 1945–46లో పాల కొల్లులో మునిసిపల్ కార్మికుల సమ్మె జయప్రదంగా జరగతంలో ఆయన పాత్ర ఉంది. 1946లోనే సాధారణ ఎన్నికలు జరిగిన క్రమంలో, పార్టీ అభ్యర్థి తరఫున పోలింగు ఏజెంటుగా మోటారు సైకిలు మీద నరసాపురం అసెంబ్లీ నియో జకవర్గం అంతా తిరిగారు. భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య తెలంగాణ పోరాటానికి సహాయం కూడగట్టడానికి వెళ్ళిన సందరంగంలో పెద్ద బహిరంగ సభ జరిగింది. ఆ తర్వాత, పి.సి.జోషి, పి.సుందరయ్యలు ప్రత్యేకంగా ఆయనతో చర్చలు జరిపారు. అంతకుముందు "ప్రజాశక్తి" వార పత్రిక, ద్వైవార పత్రికాసున్న సందర్భంగా విరాళాలకి ప్రకటన వచ్చింది. ఆయన తనకి పెళ్లికి అత్తవారిచ్చిన వెండి మరచెంబు, కంచం అమ్మి పంపించారు. 1946లోనే మళ్లీ రహస్య జీవితం మొదలయింది. 1948లో గాంధీజీ హత్య తర్వాత మళ్లీ కమ్యూనిస్టు పార్టీ మీద నిషేధం జరిగింది. విజయవాడలో కమ్యూనిస్టు, ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తల మధ్య ఘర్షణలు జరగగా, అరెస్టు అయి కైకలూరు సబ్ జైలులో దాదాపు 3 నెలలున్నాక తప్పించుకొని మళ్ళీ రహస్య జీవితంలోకి వెళ్ళారు. 1948లో పోలీసు చర్య తర్వాత తెలంగాణ లోనే కాక వెన్నుదన్నుగా వున్న కోస్తా ఆంధ్ర జిల్లాలలోనూ కమ్యూనిస్టు శ్రేణులు ఆత్మరక్షణ చేసుకొనే స్థితిలో పడ్డాయి. పార్టీ ఆదేశం ప్రకారం కామ్రేడ్స్ ఇతర ప్రాంతాలకి తరలి వెళ్ళారు. మృత్యుంజయుడు, సంకు అప్పారావు, మరి కొందరు, ఒరిస్సా వెళ్లేందుకు రాజమండ్రిలో ఒక రహస్య స్థావరానికి చేరారు. ఇంతలో స్థావరం యిచ్చిన వ్యక్తి ప్రభుత్వం యిచ్చే పారితోషికానికి ఆశపడి పోలీసులకి ఆచూకీ యిచ్చాడు. సుందరయ్య 'వీర తెలంగాణ విప్లవ పోరాటం– గుణపాఠాలు" ప్రకారం మిగతా వారిని పంపించి ఆయన ఖమ్మం ప్రాంతంలో పోరాట శ్రేణుల్లో చేరవలసి వచ్చింది. పట్టుబడిన వారందరూ చిత్ర హింసలకి గురయ్యారు. మృత్యుం జయుడు పట్టుబడిన కబురు తెలిసి అందరూ స్థావరం మార్చుకున్నారు."మా స్థావరం ఆయనకు తెలుసు, వచ్చి మమల్ని కలుసుకోవలసి వుంది. ఆయన ఆ బాధలు భరించినందువల్ల మే బతికిపోయాం" అని రాజేశ్వరరావు, సుందరయ్య చెప్పేవారు. 1950 మే 16 బొమ్మూ రు మొట్ట దగ్గర చనిపోయినట్లు పత్రికల సమాచారం ఇచ్చాయి. కాల్చిన యస్.ఐ తనికెల సుబ్బారావు రిటైరైన తర్వాత... ఫొటోగ్రాఫర్ భూషణ్‌ను కలిసి, కానిస్టేబుళ్ళు మృత్యుంజయుని కాల్చడానికి నిరాకరించగా తాను కాల్చవలసి వచ్చిందని, ఆఖరి గుండు పేల్చే వరకూ ఆయన జయజయ నినాదాలు చేస్తూ నిలబడి వున్నారని చెప్పినట్లు సమాచారం. అప్పటి సహచరులు, కొరియరులు ఎందరో తమ పిల్లలకు మృత్యుంజయుడు అని పేరు పెట్టు కున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర రిక్షా కార్మికులు తమ కాలనీకి మృత్యుంజయ నగర్ అని పేరు పెట్టారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపు రంలో "మృత్యుంజయ నగర్ కాలనీ", గ్రంథాలయం ఏర్పడ్డాయి.

# రేవంత్‌పై ప్రశాంత్ కిషోర్ అక్కసు ఎందుకు

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తే ఒక అర్థం ఉంది. కేటీఆర్ విమర్శలు చేస్తే దానికో పరమార్థం ఉంది. హరీష్ రావు ఆరోపణలు చేస్తే దాని వెనుక ఒక కారణం ఉంది. కానీ రేవంత్ మీద ప్రశాంత్ కిషోర్ ఆరోపణలు చేయడం.. తీవ్రస్థాయిలో మండిపడడం.. అన్నిటికంటే మించి ఓడిస్తానని శపదాలు చేయడం నిజంగా తెలంగాణ, బీహార్ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి. బీహార్ లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కిషోర్ జన్ సూరజ్ అనే పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ తనకు మాత్రమే సాధ్యమైన రాజకీయ వ్యూహాలను అమలు చేస్తున్నారు. యూట్యూబ్ ఛానల్స్ కు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. దీనికి తోడు జాతీయ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిలలో పాల్గొంటున్నారు. తాజాగా ఓ జాతీయ న్యూస్ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ప్రశాంత్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయన మాట్లాడారు. బీహార్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ పోటీ చేస్తోంది. మేము ఈ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించబోతున్నాం. అధికార పార్టీ మీద.. ప్రతిపక్ష పార్టీ మీద బీహార్ ప్రజలు తీవ్ర అగ్రహంతో ఉన్నారు. అటువంటి వారికి మా పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా ఉంది. కచ్చితంగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం. బీహార్ రాష్ట్రంపై ఉన్న వలస అనే ముద్రను చెరిపి వేస్తాం. మా వంతు అభివృద్ధిని చేసి చూపిస్తామని" ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు..ఇంటర్వ్యూ మధ్యలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ప్రస్తావన వచ్చినప్పుడు ప్రశాంత్ కిషోర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు." బీహార్ ప్రజలను రేవంత్ కించపరిచి మాట్లాడారు.

తెలంగాణ డిఎన్ఏ, బీహార్ రాష్ట్ర డిఎన్ఏ గురించి చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. అటువంటి వ్యక్తిని కచ్చితంగా ఓడించాలి. ఆయనను ఓడించడానికి నేను కచ్చితంగా తెలంగాణ వెళ్తాను. ఈ విషయంలో రాహుల్ గాంధీ అడ్డుపడినా ఒప్పుకోను. చివరికి నరేంద్ర మోడీ చెప్పినప్పటికీ వెనుకాడను. బీహార్ ప్రజల అస్తిత్వాన్ని దెబ్బ కొట్టే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి పై ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటానని" ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోలను గులాబీ అనుకూల సోషల్ మీడియా గ్రూపులు విపరీతంగా సర్క్యులేట్ చేస్తున్నాయి. గతంలో ప్రశాంత్ కిషోర్ గులాబీ పార్టీకి పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఇచ్చిన సలహాలను గులాబీ పార్టీ పట్టించుకోలేదు. పైగా మల్లన్న సాగర్, ఇతర ప్రాజెక్టులను ప్రశాంత్

# ఆధునిక సాంకేతికతతో భారీ రిగ్గింగ్

కర్నాటక, మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలకు సంబంధించి వెలువడుతున్న ఆరోపణల తీరు చిత్రవిచిత్రంగా ఉంది. ఈ వ్యవహారం కర్నాటకలోని అలంద్ నియోజకవర్గంలో మొదలైంది. ఆన్‌లైన్‌లో ఫారం 7 ద్వారా ఓటర్ల తొలగింపును కోరుతూ 2022 డిసెంబర్‌లో 6018 అభ్యర్థనలు అందాయి. ఈ మొత్తం వ్యవహారం సందేహాస్పదంగా మారింది. ఎన్నికల సంఘం తనంతట తానుగా ఈ వాస్తవాలను వెల్లడించలేదు. మూడేండ్ల తర్వాత బట్టబయలైన ఈ వ్యవహారం గురించి పదే పదే ఆరోపణలు వస్తున్నా, ఆఖరుకు ఈ నెలలో మరోసారి సదరు ఆరోపణలను లేవనెత్తినా ఎన్నికల సంఘం తొలుత ఇవన్నీ నిరాధారమైనవని కొట్టి పడేసింది. ఆ తర్వాత కర్నాటక ఎన్నికల సంఘం ముఖ్యాధికారి ఇందులో 24 మాత్రమే వాస్తవమైనవి, మిగిలిన 5,994 దరఖాస్తులు మోసపూరితమైనవని ప్రకటించాక కేంద్ర ఎన్నికల సంఘానికి జరిగిన తప్పు ఒప్పుకోక తప్పింది కాదు. బ్లాక్ స్థాయి అధికారుల ప్రాథమిక విచారణానంతరం ఈ విషయమై ఎన్నికల అధికారి కల్బుర్గి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. కర్నాటకలోని అలంద్ శాసనసభా నియోజక వర్గంలో ఓటర్ల తొలగింపు, మహారాష్ట్రలోని రాజురా శాసనసభా నియోజకవర్గంలో ఓట్ల చేర్పు ఏ ఒక్క వ్యక్తో చేసిన పని కాదు. ఆటోమేటిక్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఏదైనా కంపెనీ గానీ, కాల్ సెంటర్ గానీ ఈ అవకతవకలకు పాల్పడి ఉండొచ్చని తెలుస్తున్నది. ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఎంపిక చేసిన కేంద్రాలలోని ఓటర్ల జాబితాలో సీరియల్ నంబర్ 1 నుండి తొలగింపునకుగానీ చేర్పుకు గానీ అభ్యర్థనలు నమోదు చేశారు. ఇదంతా పక్కా ప్రణాళిక ద్వారా చేసిన వ్యవహారమే అనడానికి బలమైన ఆధారాలున్నాయి. అలంద్‌లో ఇద్దరు దరఖాస్తుదారులు ఫారం 7 సమర్పిస్తూ ఓటర్ల జాబితా నుండి తమ పేర్లు తొలగించమని పెట్టుకున్న దరఖాస్తులను ఎన్నికల సంఘం తిరస్కరించింది. అంటే ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా కానీ రాజకీయ ప్రయోజనాలతోనే ఇందుకు ఒడిగట్టారని స్పష్టం అవుతున్నది. ఓట్ల తొలగింపుకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసిన దరఖాస్తులలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఫోన్ నంబర్లను పేర్కొన్నారు. ఇదంతా ఎంపిక చేసుకున్న పోలింగ్ కేంద్రాల లక్ష్యంగా మారుమూల ప్రాంతం నుండి నడిపించారని అర్థమవుతున్నది. ఈ అక్రమాలకు పాల్పడిన వారి కోసం కర్నాటక సిఐడి విచారణ చేపట్టింది. జనవరి 16న సిఐడి కర్నాటక ముఖ్య ఎన్నికల అధికారికి ఒక లేఖ రాస్తూ 'మా విచారణలో ఎన్నికల ప్రధానాధికారి ఈ దరఖాస్తులు నమోదు చేసిన ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐ.పి) లాగ్ వివరాలు ఇచ్చింది కానీ ఐ.పి గమ్యస్థానం వివరాలు గానీ, పోర్టు గమ్యస్థానం వివరాలు గానీ ఇవ్వలేదు. కాబట్టి ఆ వివరాలు అందించాల్సింది'గా కోరింది. ఓటర్ల జాబితాలో అక్రమాలకు ప్రయత్నించిన వారి ఉనికి, ఆవాస ప్రాంతం కనుక్కోవడానికి ఈ వివరాలు చాలా అవసరం. ఎన్నికల సంఘం ఈ వివరాలు అందచెయ్యని పక్షంలో అలంద్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడిన పెద్ద తలకాయ (అది వ్యక్తి కావచ్చు, సంస్థ కావచ్చు, ఏ కాల్ సెంటరో కావచ్చు) ఎవరనేది బట్టబయలు చెయ్యలేరు. కర్నాటక సిఐడి 18 నెలలలో 18 అభ్యర్థనలు పంపినా ఎన్నికల సంఘం ఇప్పటి వరకు ఆ వివరాలు ఇవ్వలేదు. తొలుత కేవలం ఆరోపణలనుకున్నవి అక్రమాలేనని స్పష్టం అవుతున్నది. ఇదంతా ఒక పథకం ప్రకారం చేపట్టిన చర్యే అని కూడా స్పష్టం అవుతున్నది. కర్నాటక ఎన్నికల సంఘం ప్రధానాధికారి వివరణను అనుసరించి అలంద్‌లోని 10 పోలింగ్ కేంద్రాలలో ఓట్ల తొలగింపుకు పెట్టుకున్న దరఖాస్తులలో 5,994 ఫోర్జరీవే అని తెలియ వస్తుంది. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి ఈ మోసాన్ని గురించి బ్లాక్ స్థాయి అధికారులను హెచ్చరించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయించారు. ఈ మొత్తం వ్యవహారం అనేక ప్రశ్నలను రేకెత్తిస్తున్నది: ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ ద్వారా ఫారం 7 సమర్పించి ఓటు తొలగించమని వచ్చే అభ్యర్థనలను బ్లాక్ స్థాయి అధికారులు పర్యవేక్షించే ప్రక్రియ ఎలాంటి లోటుపాట్లు లేకుండా జరుగుతుందా లేదా? మన దేశ ప్రజాస్వామ్యాన్ని ఇంత పచ్చిగా నీరుగార్చేందుకు ప్రయత్నించడం ద్వారా ఎవరికి లబ్ధి చేకూరనున్నది? ఓటర్ల జాబితాలో అవకతవకలు చేయడానికిగాను వ్యక్తులు, కంపెనీలు ఆటోమాటిక్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నాయా? అవకతవకలు జరిగాయనేందుకు ప్రాథమికంగా విశ్వసనీయమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం మొదటి నుండీ ఈ ఆరోపణలను ఎందుకు తోసిపుచ్చుతూ వచ్చింది? ఇది దేశవ్యాప్తంగా జరుగుతున్నదా? ఓటర్ల జాబితాలో అక్రమాల గురించి ఒకటకటిగా అనేక ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో వీటిని అరికట్టే సామర్థ్యాన్ని సంతరించుకోవాలనే ఆలోచన ఎన్నికల సంఘానికి ఉన్నట్లా? లేనట్లా? ఎన్నికల్లో సమన్యాయం దక్కడం లేదన్న ఆందోళన నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో పౌరులను విశ్వాసంలోకి తీసుకుని ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘానికి ఉన్నదా? లేదా? అత్యున్నత స్థాయి జుడిషియల్ కమిషన్‌ను నియమించడం ద్వారా స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించడం కానీ, అన్ని రాజకీయపక్షాల ప్రతినిధులు, ఎన్నికల రంగ నిపుణులతో కూడిన కమిటీతో పారదర్శకంగా విచారణ జరిపించడానికి కాని ఎన్నికల సంఘం సిద్ధపడాలి. స్వయం ప్రతిపత్తిగల సంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం విశ్వసనీయత నేలబారుకు చేరింది. మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి రాజ్యాంగంలోని 324, 326 అధికరణాల స్ఫూర్తితో సమ్మిళిత, సార్వజనీన ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# విద్య పరిరక్షణ అందరి బాధ్యత

ఏటా అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకొనే సంప్రదాయం 1994లో ప్రారంభమైంది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం 5 అక్టోబర్, 1966 నాటిది. ఉపాధ్యాయులను మరియు వారి వృత్తిని ప్రభావితం చేసే సమస్యలను విశ్లేషించడానికి ఫ్రాన్స్‌లోని పారిస్ లోని ఉపాధ్యాయుల స్థితిగతులపై ప్రత్యేక ఇంటర్ గవర్నమెంటల్ సమావేశం ఏర్పాటు చేయబడింది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని అంతర్జాతీయంగా గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా జరుపు కోవాలని ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ (ఇఐ) (ప్రపంచవ్యాప్తంగా విద్యా నిపుణులను సూచించే గ్లోబల్ యూనియన్ ఫెడరేషన్) సూచించింది. 100 కి పైగా దేశాలు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాయి. ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ మరియు దాని 401 సభ్య సంస్థల ప్రయత్నాలు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయడానికి మరియు దాని గుర్తింపుకు దోహద పడ్డాయి. అక్టోబర్ 5 ప్రపంచ పిల్లలకు విద్యను అందించడంలో బోధనా వృత్తి చేసిన కృషిని గుర్తు చేస్తుంది. ఉపాధ్యాయ దినోత్సవం వాస్తవానికి మన జీవితంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న కష్టాలను, సవాళ్లను మరియు అసమానమైన పాత్రను గుర్తించే వేడుక భావి తరాలకు విద్యా ప్రణాళికలు ఎలా ఉండాలనే అంశంపై ఉపాధ్యాయుల మద్దతు కూడగట్టేందుకు విద్యాలయాలలో వేడుకగా దీన్ని నిర్వహిస్తున్నారు. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు, సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం ప్రధాన లక్ష్యం 'విశ్వ వ్యాప్తంగా ఉన్న విద్యా వేత్తలను ప్రశంసించడం వారి నైపుణ్యాలను అంచనావేయడం, వాటిని మెరుగు పరచడం'. బోధనకు సంబంధించిన సమస్యలను చర్చించు కోవడానికి దీన్ని ఒక అవకాశంగా పరిగణి స్తున్నారు. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యా యులను అధికంగా తయారు చేయలేక పోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యా యుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు, ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశం లోనే ఉన్నట్లు వెల్లడైంది. 'ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో అక్టోబర్ 5వ తేదీని 'వరల్డ్ టీచర్స్ డే'గా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ప్రసిద్ధ గురువులు ఉన్నారు. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వా మిత్రుడు, సాందీపుడు, పరశు రాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణా చార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారత దేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటాము. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్టపతిగా పదవీకాలం ముగియ గానే చెన్నైలోని అన్నా విశ్వ విద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు'శబ్దంధకారే స్సాత్/ 'రు'శబ్దంతి నిరోధతః, అంధకార నిరోధితం/ గురురీత్య బిదీయతే... అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్ద గలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యా యులు గుర్తుంచు కోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించ వలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచు కున్నారు. ఇందుకు ఉదాహరణ లుగా శ్రీరాముడు– విశ్వామిత్రుడు, శ్రీకృష్ణుడు– సాందీపుడు, శివాజీ– సమర్ధ రామదాసు, వివేకానంద– రామకృష్ణ పరమ హంసలను పేర్కొనవచ్చు. మాతృదేవోభవ– పితృదేవోభవ– ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దు తున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించు కోవాలి.

## “పతాక వేదన”

కులాల మతాల కుళ్ళు కాలువల్లో రక్తపుమరకల గుర్తులు దాయన
సమానత్వం సమాధి చేసే స్వార్థపాల”కుల” సలాము చూడనా
రైతు చట్టాల రణరంగంలో ఆఖరి శ్వాసల గాలికి ఎగురనా
బడులను మరచి గుడుల మలచే బలిసిన కొడుకుల బుద్ధిని పొగడన
దేశ సంపదలను దర్జాగదొబ్బె కార్పొ”రేట్ల” కవాతు చూడన
నిశీధి చాటున నిజాలు దాచే అభాగ్య వనితల దౌర్భాగ్య చావుల
అంతిమ యాత్రా వెలుగులు చూడనా
డెబ్బైతొమ్మిది వసంతాల స్వాతంత్ర్య దేశాన
రెండొందల లక్షలకోట్ల అప్పులు మోయనా
అమృత ఉత్సవ సంబరమంటూ విషాన్ని మిగిల్చిన మోసానికి
నవ్వనా?



నేపా సంతోష్ అచ్యుత్ కుమార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్, కాళోజి ప్రతిభ పురస్కార
గ్రహీత,8639442397.

## నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఇద్దరు యువకులను రక్షించిన పోలీసు, అగ్నిమాపక సిబ్బంది



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల ఆలయం సమీపంలోని చెక్ డ్యాం వద్ద శనివారం జరిగిన ఘటనలో ఇద్దరు యువకులను పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సకాలంలో రక్షించారు. హైదరాబాద్ కూకట్‌పల్లి నుండి వచ్చిన సుమారు 20మంది యువకులు అమ్మవారి విగ్రహ నిమజ్జనం అనంతరం స్నానం చేస్తుండగా వినయ్ అనే యువకుడు కాలు జారి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. అతడిని కాపాడేందుకు మరో యువకుడు సాయి కూడా నదిలోకి దిగి ప్రవాహంలో కొంతదూరం కొట్టుకుపోయారు. ఇద్దరూ నది మధ్యలో చెట్లను పట్టుకొని ప్రాణభయంతో నిలిచిపోయారు. ఈ విషయాన్ని గమనించిన తోటి స్నేహితులు, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ క్యూఆర్టీ, పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఉన్నతాధికారుల సూచనల మేరకు డీఎస్పీ శ్రీ ప్రసన్నకుమార్ , రూరల్ సీఐ శ్రీ జార్జి అగ్నిమాపక కేంద్ర అధికారి వెంకటేష్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది, పోలీసుల సహకారంతో తాడు సాయంతో నీటిలోకి దిగి ఇద్దరు యువకులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వారిని అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా స్థానికులు, తోటి యువకులు పోలీసు, అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు. ఈ ఘటనపై మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ నీటి ప్రవాహాల వద్ద ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, విగ్రహ నిమజ్జనాల కోసం వచ్చే వారు నది ప్రవాహ ప్రాంతాల్లోకి వెళ్లరాదని సూచించారు. అలాగే పోలీసులు ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ ప్రమాదంలో ఇద్దరు యువకుల ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు, క్యూఆర్టీ మరియు అగ్నిమాపక సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న బిజెపిపార్టీ మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని పట్టణంలో బజరంగ్ దళ్ మరియు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో ప్రతిష్టింప చేసిన దుర్గామాతను దొంతులవాడలో ఏర్పాటుచేసిన దుర్గామాత ను దర్శించుకుని నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు పాల్గొని ఆశీర్వాదం తీసుకున్న బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి ఈ సందర్భంగా చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆ అమ్మ దయతో అన్ని కష్టాలు తొలగిపోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు బూడిద తిరుపతి రేపాక శంకర్ బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బోయినిపల్లి లో భాజపా జెండాను ఎగురవేస్తాం

- బీజేపీ మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురాం
- బీజేపీ గెలుపే లక్ష్యంగా మండల సన్నాహక సమావేశం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశు రామ్ నేతృత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాజపా గెలుపే లక్ష్యంగా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ప్రజల మధ్య నిబద్ధతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల ప్రజలు ఇప్పటికే బీజేపీపై విశ్వాసం ఉంచారని, ఆ విశ్వాసాన్ని మరింత బలపరుస్తూ అత్యధిక ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలను గెలిచి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి విజయాన్ని కానుకగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి కన్వీనర్ బొంగాని అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, కొండం శ్రీనివాస్ రెడ్డి,మారం ఉపేందర్,మెరుపుల గంగాధర్, నవీన్,స్వామి కుమార్, కందారపు వెంకటేష్, సుంకపాక ప్రభు,చెంచు నాగరాజు,పాలోజి రాజేంద్ర ప్రసాద్, సారంపల్లి రాజు, ఇల్లందుల బాలయ్య, ఇల్లందుల పర్శయ్య,రాచర్ల రాజేశం,గొట్ల అయిలయ్య, రాజు,బ్రహ్మ ప్రసాద్,సూదుల సాయికుమార్,రజనీకాంత్, బుర్ర ప్రదీప్,విజయేందర్ రెడ్డి, గడ్డమీద నరేశ్,మిర్యాల శరత్ చంద్రారెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధికల్పనా దిశగా బండపల్లి అంజన్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయం

- బండపల్లి అంజన్ కుమార్ శ్రేయోభిలాషులు
- ఘనంగా “సాయి హర్షిణి ఏజెన్సీ” మేనేజింగ్ డైరెక్టర్
- బండపల్లి అంజన్ కుమార్ జన్మదిన వేడుకలు





కొడిమ్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన “సాయి హర్షిణి ఏజెన్సీ” మేనేజింగ్ డైరెక్టర్ బండపల్లి అంజన్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం వారి బంధు,మిత్రుల,శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి,మిఠాయిలు పంచి,ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “సాయి హర్షిణి ఏజెన్సీ”లో అనేక మంది నిరుద్యోగ ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధికల్పన దిశగా చేస్తున్న కృషి అభినందనీయమని,ఇదే స్ఫూర్తితో మున్ముందు మరెందరికో ఉపధికల్పనా దిశగా కృషి చేయడంలో కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దివ్యాశీస్సులతో సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించి,హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో హైడ్రా టీం అధ్యక్షులు నల్ల నవీన్ రెడ్డి, హరిత సేన చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు మామిడిపల్లి అఖిల్,సామాజిక సేవకర్త కూనవేని రాజశేఖర్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్యాట

# కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షపాతి

- ఆటో డ్రైవర్ల సేవలో పథకంతో ఆటో కార్మికులకు లబ్ధి
- రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరులో భారీ ఆటో ర్యాలీ
- ఆటో డ్రైవర్ల సేవలో పథకం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- ఆర్థిక ఇబ్బందులు ఎంత ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15000 జమ
- రాష్ట్రం మొత్తం మీద రెండు లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు రూ.435 కోట్లు అకౌంట్లలో జమ
- నెల్లూరు జిల్లాలో 17406 మంది ఆటో డ్రైవర్లకు 26 కోట్ల రూపాయలు నేరుగా ఖాతాలో జమ



నెల్లూరు (ప్రశ్న న్యూస్) నెల్లూరు నగరం పసుపుమయమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో నెల్లూరు నగరంలో టిడిపి శ్రేణులు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. మినీ బైపాస్ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుంచి స్టోన్ హౌస్ పేట వరకు జరిగిన భారీ ఆటో ర్యాలీలో నినాదాలు హోరెత్తాయి. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, నెల్లూరు నగరంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేస్తున్న సేవలను ఆటో కార్మికులు కొనియాడారు. అనంతరం నెల్లూరులోని స్టోన్ హౌస్ పేట, లక్ష్మీపురం లోని ఎస్ బి ఎస్ కళ్యాణ మండపంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు అన్ని కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. పదిలక్షల కోట్ల రూపాయలకు వడ్డీలతోపాటు అసలు చెల్లిస్తూ పథకాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర మొత్తం మీద మూడు లక్షల 12 వేల దరఖాస్తులు రాగా స్క్రూట్ ని అనంతరం 2,91,000 మందిని అర్హులుగా ప్రకటించి వారికి 15వేలవంతున ఒకేసారి 435 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలలోకి జమ చేయడం జరిగిందన్నారు. నెల్లూరులో 17,46 మంది డ్రైవర్లకు గాను 26 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నెల్లూరు అర్బన్ లో1821 మంది లబ్ధిదారులకు 2.7 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందని అదేవిధంగా నెల్లూరు రూరల్ లో 3441 మంది, కందుకూరు నియోజకవర్గం సంబంధించి1004 మందికి, కావలి నియోజకవర్గం సంబంధించి 1888 మందికి ఆత్మకూరు నియోజకవర్గం సంబంధించి 1636 మందికి కొవ్వూరు నియోజకవర్గం సంబంధించి 2585 మందికి అదేవిధంగా సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి 2651 మందికి ఉదయగిరి నియోజకవర్గం సంబంధించి 1406 మందికి ,వెంకటగిరి నియోజకవర్గంలోని మూడు మండలాలకు సంబంధించి 974 మందికి వెరసి 17406 మందికి నగదు జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి 15వేల రూపాయలు సంవత్సరానికి ఇవ్వడం చాలా సహకారిగా ఉందని తెలిపారు. ఫిట్నెస్ సర్టిఫికేట్ మొదలుకొని చిన్న చిన్న రిపేర్లు వరకు ఏం చేయాలంటే ఇబ్బందిగా ఉండేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సహాయం అరువలేనిదని అభిప్రాయపడ్డాడు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

- బలమైన అభ్యర్థులను ఎంపిక చేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని, గ్రామకమిటీలు, వార్డు కమిటీలను అప్రమత్తం చేసి పోటీ చేసిన ప్రతి స్థానంలో సిపిఐ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం ‘శేషగిరిభవన్’లో జరిగిన లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు, జిల్లాలో సిపిఐని ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు, కార్మికుల పక్షాన సిపిఐ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పోరాటాలే సిపిఐ అభ్యర్థుల గెలుపుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల సమన్వయంతో వచ్చే పార్టీలు, రాజకీయ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, నిత్యం ప్రజల్లో మమేకమయ్యే పార్టీ సిపిఐ ఒక్కటేనని అన్నారు.


కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చట్టసభల్లో అన్నివర్గాల ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిస్కారంకోసం కూనంనేని చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సర్పంచి, ఎంపిటిసి, ఏడిపిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యత మండల, గ్రామకమిటీలదేనని, ఈ ఎంపికలో ఎలాంటి వత్తిళ్లకు తావివ్వొద్దని సూచించారు. బలమైన అభ్యర్థులను, ప్రజల్లో ఉండే వారిని ఎంపిక చేసి పోటీలో నిలబెట్టి గెలిపించుకోవడం ద్వారా ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని గుర్తించాలన్నారు. డిసెంబర్ నెల 26న ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ, ఉత్సావాలు నిర్వహిస్తున్నామని, బహిరంగ సభ విజయవంతంకోసం ఆదివారం ఖమ్మంలో ఆహ్వానసంఘం సమావేశం నిర్వహిస్తున్నామన్నారు, ఈ సమావేశానికి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, ఆహ్వానసంఘం సమావేశాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలనీ సూచించారు.

సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, భూక్య దస్రు, మండలాల కార్యదర్శులు ధీటి లక్ష్మీపతి, కోమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ధనలక్ష్మి, జక్కుల రాములు, రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొంమరు.



# ఫ్లాపుల తర్వాత సూపర్ బ్లాక్ బస్టర్

సప్తసాగరాలు దాటి సైడ్ ఎబి కన్నడలో పెద్ద విజయం సాధించింది కానీ తెలుగుతో పాటు ఇతర డబ్బింగ్ భాషల్లో ఆశించిన స్పందన దక్కించుకోలేదు. అయితే హీరోయిన్ రుక్మిణి వసంత్ మనసులు గెల్చుకుంది, మిడిల్ క్లాస్ అమ్మాయిగా ఎలాంటి గ్లామర్ కోటింగ్ లేకుండా చక్కని హావభావాలతో ఆమె చూపించిన నటన విపరీతంగా కనెక్ట్ అయిపోయింది. తన కోసమే సీక్వెల్ చూసినవాళ్లు ఎందరో. ఈ ఒక్క సినిమాతో తన జాతకం మారిపోతుందని అందరూ భావించారు. అవకాశాలు చాలానే వచ్చాయి కానీ రుక్మిణి వసంత్ కు షాక్ ఇచ్చిన విషయం ఏంటంటే దాని తర్వాత ఏకంగా అర డజను ఫ్లాపులు దక్కడం. గోల్డెన్ స్టార్ గణేష్ చేసిన 'బాణాదారియల్లి' కమర్షియల్ గా సక్సెస్ కాలేదు. ప్రశాంత్ నీల్ కథ అందించిన శ్రీమురళి 'బఘీరా' తేడా కొట్టేసింది. శివరాజ్ కుమార్ తో నటించిన 'భైరతి రానగల్' ఒరిజినల్ వెర్షన్ సోసో అనిపించుకోగా డబ్బింగుల్లో డిజాస్టర్ అయ్యింది. నిఖిల్ 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అసలు ఎప్పుడు వచ్చిందో ఎప్పుడు పోయిందో కరుడుగట్టిన మూవీ లవర్స్ కూడా ఠక్కున చెప్పలేరు. విజయ్ సేతుపతి 'ఏస్' కూడా ఇదే క్యాటగిరీలో చేరింది. ఇటీవలే విడుదలైన శివ కార్తికేయన్ 'మదరాసి' సైతం ఈ క్యూలోనే కలిసి పోయింది. ఇన్ని చేదు జ్ఞాపకాల తర్వాత రుక్మిణి వసంత్ కు 'కాంతార చాప్టర్ 1 ఏ లెజెండ్' రూపంలో బ్లాక్ బస్టర్ దక్కింది. ఇందులో తను పోషించిన కనకవతి క్యారెక్టర్ రెగ్యులర్ హీరోయిన్ తరహాలో కాకుండా ఒక డిఫరెంట్ యాంగిల్ లో రిషబ్ శెట్టి ప్రెజెంట్ చేసిన తీరు సెకండ్ హాఫ్ లో ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురి చేసింది.



## ధనుష్ పట్టు ఎక్కడుందో అర్థమయ్యిందిగా

కాంతార చాప్టర్ 1 ఏ లెజెండ్ దెబ్బకు తెలుగులో ఇడ్లి కొట్టుని జనాలు లైట్ తీసుకున్నారు. టాక్ అంతంతమాత్రంగా రావడం, నెగటివ్ రివ్యూలు, ఆడియన్స్ లో ఆసక్తి లేకపోవడం లాంటి కారణాలు చాలా తక్కువ ఓపెనింగ్స్ ని తీసుకొచ్చాయి. కొన్ని మెయిన్ సెంటర్స్ లో కాంతార ఓవర్ ఫ్లోస్ తో పాటు ధనుష్ ఇమేజ్ వల్ల కాసిన్ని నెంబర్లు కనిపించాయి కానీ ఓవరాల్ గా చూసుకుంటే ఇడ్లి కొట్టు మన దగ్గర ఫెయిల్యూర్ వైపే వెళ్లేలా ఉంది. కాకపోతే లాంగ్ వీకెండ్ ఉన్న నేపథ్యంలో దీని వల్ల ఏమైనా లాభం పొందుతుందేమో చూడాలి. కానీ తమిళనాడులో ఇడ్లి కడై సీన్ ఇక్కడికి భిన్నంగా పూర్తి రివర్స్ లో ఉంది. నిన్న బుక్ మై షోలో ఇడ్లి కడై అమ్మిన టికెట్లు 1 లక్షా 70 వేలకు పైనే. రెండు రోజులు వరల్డ్ వైడ్ వసూళ్లు 21 కోట్లు దాటేశాయని ట్రేడ్ రిపోర్ట్. ఇందులో ఏపీ తెలంగాణ కాంట్రిబ్యూషన్ పది శాతం కూడా లేదంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. నిన్న సాయంత్రం, ఈవెనింగ్ షోల ఆక్యుపెన్సీలు కొంచెం మెరుగ్గా అనిపించాయి కానీ బెస్ట్ అయితే కాదు. తమిళనాడులో సగటున 40 నుంచి 70 శాతం హాజరు నమోదు కాగా తెలుగు రాష్ట్రాల్లో మాత్రం 25 శాతం లోపే పరిమితం కావడం గమనార్హం. అయితే ఓవరాల్ ఓపెనింగ్ గా చూసుకుంటే కుబేర, రాయన్ లను ఇడ్లి కడై దాటలేకపోయింది. అదొక్కటే ఫ్యాన్స్ కి లోటు. చాలా తక్కువ హైప్ తో ఇడ్లి కడై ఇంత రాబట్టడం విశేషం. పూర్తి తమిళ నేటివిటీతో రూపొందిన ఈ సినిమా తెలుగు ఆడియన్స్ కి కనెక్ట్ కాలేకపోవడానికి ఓవర్ సెంటిమెంట్ ప్రధాన కారణంగా చెప్పొచ్చు. గతంలో కార్తీ చినబాబు లాంటివి కోలీవుడ్ లో బాగా పెర్ఫార్మ్ చేసినప్పటికి మన దగ్గర మాత్రం ఫ్లాప్ ముద్ర వేయించుకున్నాయి. ఒకవేళ కాంతార చాప్టర్ 1, ఓజి కనక ఇంత దూకుడుగా లేకపోయి ఇడ్లి కొట్టు సోలోగా వచ్చి ఉంటే బెటర్ రిజల్ట్ దక్కేదేమో కానీ అరవ సాంబార్ మనకు రుచించలేదన్నది వాస్తవం. ధనుష్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ ఎమోషనల్ డ్రామాలో నిత్య మీనన్ హీరోయిన్ గా నటించింది.

# ఓటీటీలోకి రాబోతున్న 'మిరాయ్'




టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా నటించిన 'మిరాయ్' బాక్సాఫీసు వద్ద సంచనాలు సృష్టిస్తోంది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి రికార్డులు క్రియేట్ చేస్తూ దూసుకుపోతుంది.అన్ని ప్రాంతాల్లో భారీ కలెక్షన్లు రాబడుతూ సినీ సెలబ్రిటీల ప్రశంసలు పొందుతోంది. ఇప్పటివరకు ఈ సినిమా ఏకంగా రూ. 150 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. కేవలం రూ. 60 కోట్ల బడ్జెట్‌తో విజువల్ వండర్‌గా వచ్చి ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటోంది. దీంతో సినీ ప్రియులంతా ఈ చిత్రం ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈక్రమంలో.. తాజాగా, 'మిరాయ్' డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైనట్లు అధికారిక ప్రకటన విడుదలైంది. కేవలం నెలరోజులకే ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుండటం విశేషం. ఈ చిత్రం హక్కులను ప్రముఖ సంస్థ జియో హాట్‌స్టార్ సొంతం చేసుకోగా.. అక్టోబర్ 10 నుంచి తెలుగు, తమిళ, మలయాళ కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటించారు. "తొమ్మిది గ్రంథాలు. అనంతమైన శక్తి. బ్రహ్మాండాన్ని రక్షించడానికి ఒక సూపర్ యోధుడు. భారతదేశం సొంత సూపర్ హీరో మిరాయ్, అక్టోబర్ 10 నుండి మీ ఇంటి రాబోతున్నారు" అనే క్యాప్షన్ జత చేశారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న ప్రేక్షకులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. తేజ సజ్జా, కార్తీక్ ఘట్టమనేని కాంబోలో వచ్చిన ఈ సినిమాను పీపుల్ మీడియా బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ఇక ఇందులో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో మంచు మనోజ్ విలన్‌గా నటించగా.. జగపతిబాబు, శ్రియా శరణ్, జయరామ్ కీలక పాత్రలో కనిపించి నటనతో మెప్పించారు.

# ప్రేమ నుంచి పెళ్లి దాకా



ఎప్పటికప్పుడు ఆధారాల రూపంలో తమ బంధం బయట పడుతున్నా మౌనంగా ఉంటూ వచ్చిన విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ఎట్టకేలకు పెళ్లి పీటలు ఎక్కబోతున్నారు. నిన్న అత్యంత సన్నిహితులు, స్నేహితుల మధ్య జరిగిన ఎంగేజ్ మెంట్ గురించి ఏ ఫోటో బయటికి రాలేదు కానీ, ఖండిస్తూ కూడా ఎలాంటి స్టేట్ మెంట్ లేకపోవడంతో ఈ వార్తకు అనధికారికంగా అఫీషియల్ ముద్ర పడినట్టే. పలు సందర్భాల్లో, విదేశాలకు వెళ్లిన సమయాల్లో, పండగల టైంలో ఒకే చోట తామున్నట్టు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ సిగ్నల్స్ ఇస్తూ వచ్చారు. ఫాన్స్, మీడియాకు అర్థమైనా సరే వాళ్ళుగా ఎప్పుడు క్లారిటీ ఇవ్వలేదు.టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ కపుల్ గా క్రేజ్ సంపాదించుకున్న ఈ జంట వెనుక మంచి ప్రేమ కథ కూడా ఉంది. 2016లో కిరిక్ పార్టీతో కన్నడలో తెరంగేట్రం మొదలుపెట్టిన రష్మిక మందన్నకు తొలి మూవీనే సూపర్ డూపర్ హిట్ అయ్యింది. దాని హీరో రక్షిత్ శెట్టితో పరిచయం ఏకంగా నిశ్చితార్థం దాకా వెళ్ళింది. రెండేళ్లకు 2018 తెలుగులో ఛలో అవకాశం రావడం, అది ఘనవిజయం దక్కించుకోవడం జరిగిపోయాయి. ఈలోగానే రక్షిత్ తో చేసుకున్న ఎంగేజ్ మెంట్ ని మ్యూచువల్ అండర్ స్టాండింగ్ మీద రద్దు చేసుకున్న రష్మికకు అదే సమయంలో జీవితాన్ని మలుపు తిప్పిన గీత గోవిందం ఆఫర్ తలుపు తట్టింది. విజయ్ దేవరకొండతో జట్టు కట్టిన మూవీనే ఇండస్ట్రీ హిట్ కావడం ఇంకో శుభ పరిమాణం. ఇక్కడ మొదలైన ఈ ప్రేమకథ మరుసటి ఏడాది డియర్ కామ్రేడ్ తో మరింత బలపడింది. అక్కడి నుంచి ఏడేళ్ల పాటు సైలెంట్ గా ప్రేమించుకున్నారు తప్పించి పెళ్లి గురించిన ప్రస్తావన రాకుండా జాగ్రత్త పడ్డారు.

## మళ్లీ 'సీరియస్' గా శ్రీ విష్ణు




యువ కథానాయకుడు శ్రీ విష్ణు కెరీర్ ఆరంభంలో ఎక్కువగా సీరియస్ సినిమాలే చేసేవాడు. కొంచెం ముభావంగా, సీరియస్‌గా కనిపించే అతడికి ఆ తరహా పాత్రలే సూటవుతాయి అనిపించేది. అప్పట్లో ఒకడుండేవాడు, నీదీ నాది ఒకే కథ లాంటి చిత్రాల్లో సీరియస్ పాత్రలు చేసి మెప్పించాడు శ్రీ విష్ణు. ఐతే తర్వాత తన ఇమేజ్ మారిపోయింది. బ్రోచేవారెవరురా, సామజవరగమన, శ్వాగ్, సింగిల్ లాంటి కామెడీ చిత్రాలతో అతను ప్రేక్షకులను ఇంప్రెస్ చేశాడు. వీటి కంటే ముందు అతను చేసిన సీరియస్ సినిమాలన్నీ తేడా కొట్టాయి. అర్జున ఫల్గుణ, అల్లూరి లంటి సినిమాల తర్వాత ఇక సీరియస్ సినిమాలు చేస్తే వర్కవుట్ కావేమో అన్నట్లుగా వరుసగా ఎంటర్టైనర్లే చేశాడు శ్రీ విష్ణు. ఐతే ఇప్పుడు ఈ యంగ్ హీరో మళ్లీ 'సీరియస్' బాట పడుతున్నాడు. 'కామ్రేడ్ కళ్యాణ్' పేరుతో శ్రీ విష్ణు కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. జానకిరామ్ అనే కొత్త దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. నిర్మాణ సంస్థ కూడా కొత్తదే. కోన వెంకట్ సమర్పణలో వెంకటకృష్ణ, సీత అనే డెబ్యూ ప్రొడ్యూసర్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో శ్రీ విష్ణు నక్సలైట్ పాత్ర చేస్తున్నాడు. 1992లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మాడుగుల అనే ప్రాంతంలో జరిగే కథ ఇది. ఇందులో శ్రీ విష్ణు ద్విపాత్రాభినయం కూడా చేస్తున్నాడట. ఐతే నక్సలైట్ కథలకు ఈ మధ్య గిరాకి బాగా తగ్గిపోయింది. వాటిని ఎంత బాగా తీసినా.. ఇప్పటి ప్రేక్షకులకు పెద్దగా ఎక్కట్లేదు. 'విరాటపర్వం' లాంటి మంచి సినిమాకు ఎలాంటి ఫలితం దక్కిందో తెలిసిందే.

# జాన్వీ కపూర్ ఇక జాగ్రత్త పడాల్సిందే



ఒకపక్క టాలీవుడ్ లో జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి అగ్ర హీరోల సరసన ఆఫర్లు పడుతున్న బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ అటు హిందీలో టయర్ 2 స్టార్లతో జట్టు కడుతూ వరస ఫ్లాపులు మూటగట్టుకుంటోంది. పెర్ఫార్మన్స్ పరంగా తన వంతు లోపం ఏమీ లేకపోయినా సబ్జెక్టు సెలక్షన్ లో చేస్తున్న తప్పుల వల్ల గుర్తుండిపోయే సినిమాలు రావడం లేదు. ఆ మధ్య పరం సుందరి ఏం చేసిందో చూశాం. తాజాగా సన్నీ సంస్కారికి తులసి కుమారితో నిన్న థియేటర్లలో అడుగు పెట్టింది. రెండు పాటలు, కాసింత కామెడీ తప్ప మిగిలినదంతా రొట్ట రొటీన్ వ్యవహారమంటూ క్రిటిక్స్ ఈ మూవీ గురించి గట్టిగా తలంటేశారు.వరుణ్ ధావన్ హీరోగా నటించిన సన్నీ సంస్కారికి తులసి కుమారిలో ఎంటర్ టైన్మెంట్ ని ప్రధానంగా టార్గెట్ చేసుకున్నారు కానీ అది ఎంత రెగ్యులర్ గా వెళ్తోందో దర్శకుడు శశాంక్ కేతన్ గుర్తించకలేకపోయాడు. కథగా చూసుకుంటే సన్నీ (వరుణ్ ధావన్) అనే కుర్రాడికి ప్రాణంగా ప్రేమించిన గర్ల్ ఫ్రెండ్ (సన్యా మల్హోత్రా) హ్యాండ్ ఇచ్చి బాగా డబ్బున్న వాడిని పెళ్లి చేసుకోవడానికి నిర్ణయించుకుంటుంది. దీంతో ఒళ్ళు మండిన సన్నీ ఆ పెళ్లి కొడుకు ఇష్టపడిన తులసి (జాన్వీ కపూర్) అనే అమ్మాయితో చేతులు కలుపుతాడు. కొత్త జంటకు బుద్ధి చెప్పాలని డిసైడై ఒక ప్లాన్ వేసుకుంటారు. దాన్ని తెరమీదే చూసి తరించాలి. అవుట్ డేటెడ్ ట్రీట్ మెంట్ తో సన్నీ సంస్కారికి తులసి కుమారి అధిక శాతం విసుగు తెప్పిస్తుంది. ప్రతి సన్నివేశం ఈజీగా ముందే ఊహించేలా స్క్రీన్ ప్లే సాగడం ప్రధానమైన మైనస్. జాన్వీ, సాన్య పోటీపడి నటించినప్పటికీ పాత చింతకాయ పచ్చడి స్టోరీలో అవి కొట్టుకుపోయాయి.

## 'కల్ట్' సినిమా నుంచి బిగ్ అప్డేట్..




కన్నడ బ్యూటీ రచిత రామ్ ఇటీవల 'కూలీ' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం రచిత రామ్ వరుస ప్రాజెక్ట్సలో అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీ అయిపోయింది. ఈ అమ్మడు భాషతో సంబంధం లేకుండా నటిగా ఫుల్ జోష్‌లో ఉంది. ఆమె నటిస్తున్న చిత్రాల్లో 'కల్ట్' ఒకటి. ఇది 'బ్లడీ లవ్' అనే ట్యాగ్‌లైన్‌తో రాబోతుంది. ఈ రొమాంటిక్ థ్రిల్లర్‌లో జైద్ ఖాన్ సరసన రచిత రొమాన్స్ చేయనుంది. అనిల్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో మలైకా వాసుపాల్ ,రంగాయణ రఘు, అచ్యుత్ కుమార్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఈ చిత్రాన్ని కెవిఎన్ ప్రొడక్షన్స్, లోకీ సినిమాస్ బ్యానర్స్‌పై అనిల్ కుమార్, సంతోష్ శేఖర్, నరసింహా నిర్మిస్తున్నారు. ఈ మూవీ వచ్చే ఏడాది జనవరి 23న థియేటర్స్‌లోకి రాబోతుంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న 'కల్ట్' నుంచి చిత్రబృందం వరుస అప్డేట్స్ ఇస్తున్నారు. తాజాగా, హీరోయిన్ రచిత రామ్ పుట్టినరోజు కావడంతో ఆమెకు విషెస్ తెలుపుతూ ఓ పోస్టర్‌ను షేర్ చేశారు. ఇక ఇందులో ఆమె లేడీ డాన్‌గా కనిపించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. విడుదలైన పోస్టర్‌లో... రచిత ఓ పల్చటి డ్రెస్ ధరించి బ్లాక్ షార్ట్‌లో బాత్రూమ్‌లో టాయిలెట్ సీటింగ్‌పై కూర్చొని సిగరెట్ తాగుతూ మాస్ లుక్‌లో కనిపించింది. ఇక ఆమె పక్కన మంటలు చెలరేగి గిటార్ కాలిపోతుండగా.. వెనకాలే ఓ వ్యక్తి బాధతో చూస్తున్న ఫొటో కనిపిస్తుండటం గమనార్హం. ఇక ఇందులో "నీ జ్ఞాపకాలను ఫ్లష్ చేసి తుడిచి పెట్టలేను" అనే కొటేషన్ రాసి ఉండటం ఆసక్తికరంగా మారింది. లవ్ ఫెయిల్యూర్ అయిన అమ్మాయి ఆ తర్వాత ఎలా మారిపోయింది.. ఆమె జీవితం ఏ మలుపులు తిరుగుతుంది.. అనే పాత్రలో రచిత కనిపించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

## సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి : డాక్టర్ రజిత**

**- కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ - సూచనలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రంలో హాజరు రిజిస్టర్, వివిధ ఆరోగ్య పథకాల రికార్డులను పరిశీలించారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సీసీఏ నియమావళి ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.రక్తపరీక్షల ల్యాబ్ పనితీరును పరిశీలించి, సేకరించిన నమూనాలను నిర్దిష్ట సమయంలో జిల్లా కేంద్ర (టీ - హబ్)) తెలంగాణ ల్యాబ్‌కి పంపాలని ఆదేశించారు. అదేవిధంగా 0-5 సంవత్సరాల పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల నిల్వలు, మందుల లభ్యతను తనిఖీ చేసి, అవసరమైన సదుపాయాలు సమయానికి అందుబాటులో ఉంచాలని సూచించారు.ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రేణు ప్రియాంకకు, ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలంటూ సూచనలు ఇచ్చారు.

## పాఠశాల వంట గదిలో చోరీ..!!



జూలూరుపాడు(ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 04: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వంటగది తాళాలు పగలగొట్టికొట్టి వంట పాత్రలు ఎత్తకెళ్ళిన సంఘటన చోటుచేసుకుంది. దసరా సెలవులు ముగియడంతో మధ్యాహ్నం భోజనం కార్మికులు పాఠశాల పునః ప్రారంభం రోజు వంట చేయడానికి వెళ్లగా వంటగది తలుపులు పగలగొట్టి ఉండడం గమనించి ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. వంట కార్మికుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయులు మరియు సహోపాధ్యాయులు వంటగదిని పరిశీలించి వంట పాత్రలు ఎత్తుకెళ్లినట్టుగా నిర్ధారించుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## జూలూరుపాడు జడ్పీటిసి రెసులో పాపిన్ని..!!

**- అధిష్టానం అదృష్టం ఎవరికి వరించనుందో.??**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 04: జూలూరుపాడు మండల జడ్పీటీసి స్థానం బీసీ జనరల్ కు రిజర్వ్ కావడంతో జూలూరుపాడు జడ్పీటీసిగా పోటీ చేసేందుకు అధికార పార్టీకి చెందిన పాపిన్ని సుముఖంగా ఉన్నట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున వైరా అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు అత్యంత సన్నిహితుడు. జడ్పీటిసిగా తను గెలిచే అవకాశం ఉంటుందని భావిస్తున్నాడు. తనకే టిక్కెట్ వస్తుందనే దీమాగా ఉన్నారు. వైరా నియోజకవర్గం శాసన సభ్యులు రామదాస్ నాయక్ ఆశీస్సులతో పాపిన్ని జనార్దన్ జడ్పీటీసీ అయ్యే అవకాశం ఉందనే ప్రచారం జోరుగా సాగుతుంది. జూలూరుపాడు మండలపరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన పాపిన్ని జనార్దన్ మండల జెడ్పిటిసి బిసీ రిజర్వేషన్ కావడంతో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆశీస్సులతో పోటీ చేస్తానని శనివారం తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రచారం చేశానని, మండలం జెడ్పిటిసి బీసీ రిజర్వేషన్ అయినందున తనకు కాంగ్రెస్ పార్టీ తరఫున అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేస్తున్నారు. జనార్దన్ తోపాటు మరి కొంతమంది నాయకులు జడ్పీటీసీ టికెట్ కోసం తీవ్రంగా పోటీ పడుతున్నట్టు గుసగుసలు వినబడుతున్నాయి.

## తల్లాడ మేజర్ పంచాయతీ బీసీల్లో అధిక జనాభా ఉన్నవారికి కేటాయించాలి..

**- అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడిన వారికి టిక్కెట్లు ఇవ్వాలి..**



తల్లాడ, అక్టోబర్ 4 (ప్రశ్నన్యూస్) : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ టిక్కెట్ ను ఈసారి బీసీలను అధికంగా ఉన్న కులానికి కేటాయించాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ను కలిసేందుకు సిద్ధమయ్యారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తల్లాడలో అహర్నిశలు కష్టపడ్డామని తెలిపారు. గతంలో మేము అనేక పదవులు చేసిన అనుభవం ఉందని, తమకు ఈసారి మేజర్ గ్రామపంచాయతీ టిక్కెట్ ను ఇవ్వాలని కోరుతున్నారు. తల్లాడ గ్రామపంచాయతీలో ముక్కు, మొఖం తెలియని అభ్యర్థులను నిలబెడితే ఓడిపోయే అవకాశాలు ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. తమ కులంలో అత్యధిక శాతం జనభా ఉన్న తమకు గ్రామపంచాయతీ టిక్కెట్ కేటాయించాలని కోరుతున్నారు. ఈ మేరకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను కలిసేందుకు తల్లాడలోని కులాలు.సిద్ధమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో మట్ట రాగమయి గెలుపొందేందుకు పోలింగ్ బూతుల్లో కష్టపడి పని చేశామని తెలిపారు. ఈసారి టికెట్ ఇవ్వకపోతే పంచాయతీ ఓడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# మంథని పేరును మంటగలిపిన మంథని ఎమ్మెల్యే..

**- బాకీపడ్డ హామీలపై ఇంటింటికి అవగాహన కల్పించాలే**

**- 420హామీలిచ్చిన దుద్దిళ్ల గురించి సమాజానికి చెప్పాలే**

**- కాంగ్రెస్ పార్టీని నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవు**

**- అధికారం కోసం కాదు ప్రజల కోసమే పోరాటం చేస్తం**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





మంథని( ప్రశ్న న్యూస్) దేశంలో మంత్రిపురిగా చదువులు వేదాలకు నిలయంగా పేరుగాంచిన మంథని పేరు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మంటగలుపుతున్నాడని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీకార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను అప్రమత్తం, చైతన్యం చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగేందుకు రావాలని కాంగ్రెస్ నాయకులను నిలదీసేలా ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. అయితే నిత్యం బీఆర్ఎస్ పార్టీపై తనలాంటి బీద బిడ్డపై విషం కక్కే మీడియా సంస్థలు సైతం 420హామీలకు రూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ నీతిని సమాజానికి చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. 420హామీలు రాసిన దుద్దిళ్ల శ్రీధర్ చదువుకున్న వ్యక్తిగా రాజకీయ కుటుంబంలో పుట్టిన వాడిలా చలామణి అవుతున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. 22నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో అక్కా చెల్లెలకు ఒక్కొక్కరికి 55వేలు, వృద్ధులు వితంతులు, బీడి కార్మికులకు 44వేలు, దివ్యాంగులకు 44వేలు, ఆడబిడ్డలకు తులం బంగారం, చిన్నారులు కళాశాలకు వెళ్లే స్కూటీలు, ఫీజురియింబర్స్ మెంట్ కింద వివిధ సంస్థలకు 8వేల కోట్లు బాకీ ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే రైతు భరోసా కింద ఒక్కో రైతుకు 76వేలు, రుణమాఫీ 80శాతం కూడ పూర్తి చేయకుండా అనేక మంది రైతులకు రెండు లక్షల చొప్పున బాకీ ఉందన్నారు. రైతు కూలీలకు 24వేలు, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కింద 88వేలు, విద్యాభరోసా కార్డు ఇస్తమని చెప్పిన ప్రభుత్వం ఒక్కొక్కరికి 5లక్షలు, ఉచితబస్సుతో మోసపోయిన ఆటో అన్నలకు రెండేళ్లలో 24వేలు బాకీ ఉన్నట్లు వివరించారు. 200యూనీట్లు ఫ్రీ అని చెప్పినా ఎక్కడా అది అమలు కావడం లేదని, ఇల్లు లేని నిరుపేదకు ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క ఇల్లుకట్టించలేదన్నారు. ఉద్యమకారులను మభ్యపెట్టిండ్లు 250చదరపు గజాల ఇంటి స్థలం 5లక్షలు ఇస్తమని మోసం చేశారని, రాజీవ్ యువకిరణాల పేరు నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ఇలా హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌ను ఉపేక్షించుకుంటూ పోతే వాళ్ల మోసాలకు హద్దులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే కాదు ప్రజాస్వామ్యం తెలిసిన వాళ్లు ఓట్లు వస్తే నోట్ల సంచులు, పథకాలను చూపి వాటిని అమలు చేయకుండా మోసం చేసే వాళ్ల గురించి సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవని, 78ఏండ్లలో 50ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఇప్పటికి చీకట్లోనే ఉంచిందన్నారు. దేశం నుంచి మొదలై రాష్ట్రం గ్రామం వరకు కాంగ్రెస్ అనాదిగా మోసం చేస్తూనే వస్తుందన్నారు. ఈసారి ఎమ్మెల్యే కుటుంబం మంథని నియోజకవర్గాన్నే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేసిందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మంథని పేరును మంట గలుపుతున్న మంథని ఎమ్మెల్యేకు ఎన్ని అవార్డులు, వరల్డ్ రికార్డులు ఇచ్చిన తక్కువేనని, ఇంత జరుగుతున్నా మంథని ఎమ్మెల్యే చీమకుట్టినట్లు కూడా కావడం లేదని, మళ్లీ ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవచ్చనే ఆలోచన ఉందన్నారు. 22నెలల కాలంలో ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బాకీ పడిందని, ఆ విషయాన్ని గడపగడపకు తీసుకెళ్లాలని, మన పోరాటంతో కాంగ్రెస్ పార్టీలో చీకట్లో ఉన్న వాళ్లకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. మనం అధికారం కోసం కాదు ప్రజల కోసమే పని చేస్తున్నామని, అధికారంలో ఉంటే ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం అధికారంలో లేకపోతే ప్రతిపక్షంలో ఉంటూ ప్రభుత్వం మెడలు వచ్చి పనులు చేయించాలన్నారు. ఆనాడు ఎమ్మెల్యే ఉండి కాళేశ్వరం ప్రాజెక్టు రివ్యూ మీటింగ్ పేరుతో పనులు చేయవద్దని చెప్పిన చరిత్ర మంథని ఎమ్మెల్యేదని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఒక్క క్షణం కూడా అలసత్వం చేయకుండా కాంగ్రెస్ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్ధేశం చేశారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి..!!

**- బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు..**

**- కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు.**





జూలూరుపాడు (ప్రశ్నన్యూస్) అక్టోబర్ 04: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో యల్లంకి సత్యనారాయణ నివాసంలో జూలూరుపాడు మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు హాజరై జూలూరుపాడు మండల ముఖ్య కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, విభేదాలను పక్కన పెట్టి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ తెలిపారు. ఇందుకోసం కార్యకర్తలంతా సమిష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరముందని స్థానిక సంస్థల ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని, రాత్రిబవంళ్లు కష్టపడి పనిచేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పుచేశామని ప్రజలు పశ్చాత్తాపపడుతున్నాని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు.
- ముఖ్యంగా రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారని ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి సహకార సంఘాల ఎదుట నిలబడుతున్నారని పేర్కొన్నారు ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని, పంతాలకు వెళ్లకుండా పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలనిబీఆర్ ఎస్ పార్టీ నాయకులు యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, లకావత్ హేమ్లా రెడ్డిబోయిన రాము, మాజీ ఎంపీపీ మూడు చిట్టిబాబు, యదలపల్లి వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భూక్యా సేవా, దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, కొడెం సీతాకుమారి, పదిమళ్ళ రాంబాబు, తాళ్లూరి రామారావు, సాయిని హరీష్, భూక్యా చందు, దిగిన్ని అప్పారావు, బానోత్ శంకర్, వెంకన్న మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## జిల్లా రవాణా శాఖ కఠిన చర్యలకు సిద్ధం - వాహనదారులకు అలర్ట్

**- ట్యాక్స్,ఫిట్‌నెస్ లేకుండా వాహనాలు నడిపితే సీజ్**

**- రేపటి నుండే విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తాం**

**-జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి : వంశీధర్**



వేములవాడ / సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లాజిల్లాలో గూడ్స్,ప్రయాణీకుల రవాణా వాహనాల పన్ను చెల్లించకుండా నడుస్తున్నాయన్న దానిపై రవాణాశాఖ అప్రమత్తమైంది. మొత్తం 4,419 వాహనాలు రోడ్డు ట్యాక్స్ బకాయిలో ఉన్నాయని జిల్లా రవాణా ఇంచార్జి అధికారి వంశీదర్ వెల్లడించారు. ఈ సందర్భంగా వంశీధర్ మాట్లాడుతూ సిరిసిల్ల డివిజన్‌కి 2,787, వేములవాడ డివిజన్‌కి 1,632 వాహనాలు చెందినవని వివరించారు.అలాగే 11,425 వాహనాలు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా రోడ్లపై నడుస్తున్నాయి. ఇందులో సిరిసిల్ల డివిజన్‌లో 6,647, వేములవాడ డివిజన్‌లో 4,778 వాహనాలు ఉన్నాయని రికార్డులు చెబుతున్నాయని తెలిపారు."ఈ నెల 6వ తేదీ సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు ప్రారంభిస్తాం. ట్యాక్స్, ఫిట్‌నెస్ లేని వాహనాలపై కేసులు నమోదు చేసి సీజ్ చేస్తాం" అని వంశీదర్ స్పష్టం చేశారు.

## అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది: మహమ్మద్ సద్దాం



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) అంబర్ పేట్ అలీ కేఫ్ ఓల్డ్ దుర్గా నగర్ పంజా ఆశిరా?నాలో ఆమెనాభి జ్ఞాపకార్థం ముతవల్లి యూసుఫ్ బాబా ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ సద్దాం హుస్సేన్,ఇస్మాయిల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంజ ఆశిరా?నాలో ప్రతి సంవత్సరం ఆమెనాభి జ్ఞాపకార్థం మహా అన్నదాన కార్యక్రమం చేస్తున్నారని ఈ కార్యక్రమంలో వేలాది సంఖ్యలో భక్తులు హాజరై అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో డిజే సజు , యూసుఫ్ , షేక్ ఇబ్రహీం, పాషా , జమిర్ , చంద్, మొహమ్మద్ ఇస్మాయిల్ , మొహమ్మద్ మహేబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎనికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంసీఎంసీ రూల్స్ ను తప్పక పాటించాలి

**ఎం సి ఎం సి సెంటర్ ప్రారంభోత్సవంలో**

**జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎం సి ఎం సి (మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) రూల్స్ ను తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారీ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమాచార ,పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఎంసీఎంసీ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎం సి ఎం సి మీడియా కేంద్రంలో రిజిస్టర్లు, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఐ డి ఓ సి లో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదులను ఎలా పరిష్కరించాలో అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల సంఘం రూల్స్ ను పాటించాలని, రూల్స్ కు లోబడి అభ్యర్థులు పోటీ చేయాలన్నారు. ఎం సి ఎం సి లో పలు అనుమతులు పొంది తద్వారా ఎన్నికలకు ముందుకెళ్లాలని సూచించారు. ఎం సి ఎం సి లో ప్రకటనలు,మొదలగునవి ఎంసీఎంసీ ద్వారానే అభ్యర్థులు అనుమతి పొందాల్సిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచితం ఉచితం...

## ఉబ్బసం (అస్తమా), గుండె జబ్బు, కొలెస్ట్రాల్ నివారణకు మందు

- శరత్ పౌర్ణమి సందర్భంగా శంషాబాద్ మండలం, మదనపల్లి గ్రామంలో జటానంద స్వామి గోశాల ఆశ్రమ గురువు సుదర్శన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో
- అస్తమా, గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ నివారణ కోసం అత్యంత ఖరీదైన వనమూలికలతో తయారు చేసే ఔషధం
- మీకు, మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం తరలిరండి
- సమాజ శ్రేయస్సు కోసం ప్రతి సంవత్సరం శరత్ పౌర్ణమి నాడు వనమూలికా వైద్యులు సుదర్శన్ ముదిరాజ్ అందించే అద్భుత మైన ఔషధం






**శంషాబాద్(ప్రశ్న న్యూస్)** శరత్ పౌర్ణమికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఆ రోజు చంద్రుడి నుండి అమృతం కురుస్తుందన్న నానుడి ఉంది అందుకోసమే శరత్ పూర్ణిమ రోజు రాత్రి చంద్రకాంతి చాలా ముఖ్యమైనదిగా మన ఋషులు, మునులు తెలిపారు. ఆ రోజున చంద్రుడు పదహారు దశల్లో కనిపిస్తాడని నమ్ముతారు. రాత్రి సమయంలో ఆకాశం నిర్మలంగా ఉండటం వల్ల చంద్రుడు మరింత తేజోవంతంగా ప్రకాశిస్తూ దర్శనం ఇస్తాడు. ఇది మన శరీరాన్ని, మనస్సును శుద్ధి చేస్తుంది. సానుకూల శక్తిని(కాస్మిక్ ఎనర్జీ) అధికంగా అందిస్తుంది దానితో మంచి ఆరోగ్యం వస్తుందని చంద్రుని కిరణాలు తాకేలా ఆ రోజు వెన్నెలలో తిరగాలని మన పూర్వీకులు ఆచరించి మనకు తెలిపారు. శరత్ ఋతువులో ఆశ్వీయుజ మాసం శుక్ల పక్ష పౌర్ణమి శరత్ పూర్ణిమను ఓ పండగగా జరుపుకుంటారు. ఈరోజు శరదృతువు ఆగమనాన్ని సూచిస్తుంది. శరత్ పూర్ణిమ రోజున శ్రీ మహా విష్ణువు లక్ష్మి దేవి, చంద్రుడిని పూజిస్తారు. శ్రీకృష్ణుడు చాలావేల సంవత్సరాల క్రితం ఈ చంద్రుని వెన్నెలలో గోపికలందరితో కలిసి నాట్యం చేశాడని చెబుతారు. పూర్ణిమ నృత్యం, వేడుకలకు ప్రసిద్ధి చెందింది. అంతే కాదు ఈ రోజున లక్ష్మీదేవి భూమిని సందర్శించడానికి వస్తుందని కూడా నమ్మకం. ఇక శరత్ పౌర్ణమి రోజు రాత్రి పూజానంతరం చంద్రకాంతిలో అంటే వెన్నెలలో కీర్ ఉంచే సంప్రదాయం ఉంది. శరత్ పూర్ణిమ తిథి అక్టోబర్ 6 నాడు పాయసాన్ని పూజించి తీసుకుంటారు. పాలతో చేసిన పాయసం ఎందుకు ఉంచాలి.? బియ్యం, పాలతో చేసిన పాయసాన్ని కొన్ని ఆశ్రమాలు స్వచ్ఛమైన ఆవు పాలు కుంకుమ పువ్వు, వనమూలికలతో చేసిన పాయసాన్ని శరత్ పూర్ణిమ రోజు రాత్రి చంద్రకాంతిలో పెట్టి పుజిస్తారు. శరత్ పూర్ణిమ రోజు రాత్రి చంద్రకాంతి చాలా ముఖ్యమైనది పాలతో చేసిన పరమాన్నం, ఆవు పాలతో చేసిన ఔషధంకు వెన్నెల కిరణాలు తగిలేలా పెట్టడంతో దానికి అమృతం వంటి ఔషధ గుణాలు లభిస్తాయని నమ్ముతారు. ఈ రోజున పాలు, బియ్యం పాయసన్ని, ఔషధాన్ని ఒక పాత్రలో ఉంచి నెట్ గుడ్డ కప్పి చంద్ర కిరణాలు ఆ పాత్రపై ప్రసరించేలా ఉంచుతారు. బ్రహ్మ ముహూర్తంలో ఆ పాయసాన్ని పరమశివునికి, శ్రీ విష్ణువుకు నైవేద్యంగా సమర్పించి, కుటుంబ సభ్యులకు పంచిపెట్టిన చంద్రుని 16 దశలు శరత్ పూర్ణిమ రోజున చంద్రుని కాంతిలో చంద్రుడు 16 కళలు ఉంటాయని విశ్వాసం. అమృతం, ఆలోచనలు, అందం, ఆరోగ్యం, కోరికలు నెరవేర్పు, జ్ఞానం, ప్రకాశం, శాంతి, కీర్తి, కాంతి, సంపద) ప్రేమ, శాశ్వతం, సంపూర్ణత అంటే కార్యాచరణ, పూర్ణామృతం అంటే ఆనందం ఈ కళలు ఆ పాలకు పాల పదార్థాలకు చేరుకుంటాయని విశ్వాసం. హైదరాబాద్ సోమవారం 6, అక్టోబర్ 2025 శంషాబాద్, మదనపల్లి ఆశ్రమంలో పాయసం ప్రత్యేకత(శ్రీశైలం సున్నిపెంటలోని జటానంద ఆశ్రమంలో ఆయన ప్రియ శిష్యుడు సుదర్శన్ ముదిరాజ్ గురు పరంపర ద్వారా మంచి వనమూలిక వైద్యం నేర్చుకొని గురువు బాటలో ఎలాంటి లాభా పేక్ష లేకుండా ఉచితంగా శరత్ పౌర్ణమి నాడు తయారు చేసే అమృతమైన పాయసాన్ని ప్రజల అందిస్తారు. స్వచ్ఛమైన ఆవుపాలతో పాటు లక్షల విలువ చేసే కుంకుమ పువ్వు, అత్యంత ఖరీదైన ఆయుర్వేద వనమూలికలు చేర్చి వాటిని శరత్ పౌర్ణమి రాత్రి వెన్నెలకు పెట్టి గురువులు, భక్తుల సమూహంతో భజనలు, కీర్తనలు చేస్తూ పరమశివుని, విష్ణువుని, బ్రాహ్మని ఇతర దేవతలను గురువులను పూజిస్తూ పండగ వాతావరణం మధ్య శరత్ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించి వెన్నెల లో అమృతం పాల పాయసంలోకి వచ్చిన తర్వాత కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేసి అక్కడికి వచ్చిన రోగులకు, ప్రజలకు ఉచితంగాఅందించడం వనమూలికా వైద్యుడు సుదర్శన్ ముదిరాజ్ తన జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన, ఎంత కష్టం వచ్చినా ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆయన సమాజానికి చేస్తున్న ఎంతో సేవలో ఇది ఒక చిన్న భాగమే. అందుకోసమే మనం, మన కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం శరత్ పౌర్ణమి రోజు శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామం నందు ఉన్న జటానంద ఆశ్రమంలో మీ కుటుంబ సభ్యులతో వచ్చి ఉచితంగా ఇచ్చే ఆస్తమా, కొలెస్ట్రాల్ నివారణ, గుండె జబ్బుల నివారణ, ఉబ్బస నివారణ వంటి వ్యాధుల నుండి పాయసాన్ని తీసుకుని రక్షించుకోండి.

**సర్వేజనా సుఖినోభవంతు**
**డేట్ 6 -10-2025, ఉచితంగా మందు ఇవ్వబడు అడ్రస్**
**కె. సుదర్శన్ ముదిరాజ్ గ్రామం: మదనపల్లి, మం||**
**శంషాబాద్, రంగారెడ్డి జిల్లా**
**Free Medicine Distributed from Madhanpally Vill, Shamshabad Mdl, RR Dist.**
**Cell: 9703334525, 9440543323**

# నాచారం ఈఎస్ఐ ఆసుపత్రి పరిస్థితులు దారుణం

# కార్మికులు ఆందోళన

**ఆసుపత్రి నిర్వహణలో అడుగడుగునా లోపాలే**

**ఆసుపత్రి లోపట పరిస్థితి దేవుడెరుగు బయటనే అద్వాన్నం**

**శానిటేషన్ సిబ్బంది విధులు మర్చిపోయారా.? అధికారుల పర్యవేక్షణ లేదా.?**





నాచారం (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాచారం ఈ.ఎస్.ఐ. (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్) ఆసుపత్రి, ఉద్యోగులు,ప్రజల ఆరోగ్య సేవల కోసం కీలక కేంద్రంగా గుర్తించబడినప్పటికీ, ఇక్కడి నిర్వహణలో తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి. వాటిని సరిదిద్దుకోవడానికి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం ఆసుపత్రి ఆవరణలో విరిగిన విద్యుత్ స్తంభాలు, పనికిరాని మొక్కలు, రోడ్ల నిర్వహణలో లోపాలు, పారిశుద్ధ్యం సరిగా లేకపోవడం, తీవ్రమైన దుర్గంధం వంటి సమస్యలు నెలకొన్నాయని. ఆసుపత్రి బయటే ఇలాంటి పరిస్థితులు ఉంటే, ఎలాంటి ఉత్తమ వైద్య సేవలు అందించగలరో అవగతమౌవుతోందని వెల్లడించారు.

### నిర్వాహకుల నిర్లక్ష్యం - సమస్యలకు కారణం..

కార్మికుల అభిప్రాయమేరకు, ఆసుపత్రి నిర్వహణ కాంట్రాక్టర్, సూపరింటెండెంట్ తమ బాధ్యతలను సరైన రీతిలో నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారు. అధికారుల పర్యవేక్షణలో లోపం వల్ల ఈ సమస్యలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రధాన గేటు లోపట రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని కోట్లు ఖర్చుపెట్టి భవనాన్ని నిర్మించారు కానీ చిన్నపాటి రోడ్డును ఎందుకు వదిలేసారని ప్రశ్నిస్తున్నారు. గుంతల మయంగా మారిన రోడ్డుపై వాహనాలు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వర్షపు నీరు నడుస్తుందని వెంటనే అక్కడ సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### నిధుల అక్రమ వాడకం అనుమానం..

కొంతమంది కార్మికులు, కాంట్రాక్టర్ సరిపడా సిబ్బంది నియమించలేదా, లేదా ఉన్నతాధికారులకు బూటకపు నివేదికలు సమర్పించి ప్రభుత్వ నిధులను అక్రమంగా స్వీకరిస్తున్నారేమో అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి బయట మొక్కలను తొలగించడానికి ఎందుకింత నిర్లక్ష్యం చేస్తున్నారని పారిశుధ్య సిబ్బంది ఉన్న అధికారులు వాటిని తొలగించడానికి ఎందుకు శ్రద్ధ చూపడం లేదో వాళ్లకే తెలియాలి. అక్కడికి వచ్చే రోగులకు వారి బంధువులకు ఇబ్బందులుగా మారుతున్నాయి.

### కార్మికుల డిమాండ్లు..

ఈ పరిస్థితుల నేపథ్యంలో, కార్మికులు ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఆసుపత్రి పరిస్థితులను తక్షణమే అభివృద్ధి చేయాలని, ఒక స్తంభానికి లైట్ పడిపోయి ఉన్న వాటిని మరమ్మత్తులు చేయకుండా మెయింటెనెన్స్ సిబ్బంది ఏం చేస్తున్నారని ఇలా చూస్తే ఆసుపత్రిలో అడుగడుగునా సమస్యలు దర్శనమిస్తున్నాయని వాటిని వెంటనే తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు.



ప్రజల ఆరోగ్యం మా ప్రధాన బాధ్యత అనే పదాన్ని ప్రభుత్వ వైద్యులు ఎప్పుడూ మర్చిపోయారని కొంతమంది మాత్రం మంచి సేవలు అందిస్తుంటే చాలామంది సిబ్బంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోగుల పట్ల కనీస ప్రేమ ఆప్యాయతలు చూపకుండా నామమాత్ర వైద్యం చేసి పంపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆసుపత్రి ఆవరణలో నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల సమస్యలు కొనసాగుతుంటే మాకు ఉత్తమ వైద్య సేవలు అందవు అని రోగులు కటాకండిగా తెలుపుతున్నారు.




### అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి..

ఆసుపత్రి నిర్వహణలో లోపాలు ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించకూడదని హెచ్చరిస్తూ, సమగ్ర దృష్టితో, క్రమబద్ధమైన పర్యవేక్షణతో మార్పులు తీసుకోవాలని దీనిపై ఆరోగ్యశాఖ అధికారులు కార్మిక శాఖ సంబంధించిన ఉన్నతాధికారులు స్పందించిని ఆసుపత్రి వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు అన్నివేళలా డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉంచాలని దానితోపాటు రోగులకు అవసరమున్న మందులను కచ్చితంగా సరఫరా చేయాలని సూచిస్తున్నారు.

## నాచారం డివిజన్‌లో

# సమస్యలపై పట్టింపేది

- రహదారిపై మ్యాన్ హోల్ కవర్ వేయడంలో నిర్లక్ష్యం ఎందుకు
- ప్రజల సమస్యలు అంటే అధికారులకు, పాలకులకు చులకనేనా.?
- రహదారిపై ఇంత నిర్లక్ష్యం ఉంటే ఇక కాలనీలలో బస్తీలలో పరిస్థితి ఏమిటో



**నాచారం (ప్రశ్న న్యూస్)** ప్రజల సమస్యలు పాలకులకు, అధికారులకు కనిపించడం లేదు, ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్న తీర్చాలని చిత్తశుద్ధి లేకపోవడం ఇప్పుడు సర్వసాధారణంగా మారింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సమస్యలకు నిలయంగా మారింది. అధికారులు మాత్రం బాధ్యతారాహిత్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారుతున్నారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారుతున్నాయి. వీళ్ళ నిర్లక్ష్యం వల్ల కొన్ని సమయంలో ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. నాచారం డివిజన్ పరిధిలో సమస్యలు తీర్చడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారని సమస్య ఉందని తెలిసి కూడా వెంటనే తీర్చాలన్న చిత్తశుద్ధి అధికారులకు లేకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. ప్రతినెల సమయానికి జీతాలు తీసుకునే అధికారులు, సిబ్బంది ప్రజల సమస్యలను తీర్చడంలో ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. నాచారం డివిజన్ ప్రధాన రహదారిలో ఈఎస్ఐ ఆసుపత్రి ముందు మ్యాన్ హోల్ పగిలిపోయి ప్రమాదకరంగా మారిన ఇప్పటివరకు దానిపై మూత ఏర్పాటు చేయాలన్న బాధ్యత అధికారులు చూపకపోవడం ఏమిటని డివిజన్ పరిధిలో పలు కాలనీలో ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువచ్చిన వాటిని తీర్చడంలో పూర్తిగా విఫలం చెందారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమస్యల వల్ల ప్రమాదాలు జరిగే వాహనాదారులు గాయాలపాలు కావడం లేదా ప్రాణాలపైకి తీసుకొచ్చుకోవడం జరుగుతుందని మ్యాన్ హోల్ లను యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు చేసి కవర్లు వెంటనే ఏర్పాటు చేయాలని పాలకులు దీనిపై దృష్టి సారించారని స్థానికులు కోరుతున్నారు. రహదారిపై ఉన్న సమస్యను అధికారులు ఇంత నిర్లక్ష్యం చేస్తే ఇక కాలనీలలో, బస్తీలలో ఉన్న సమస్యలపై ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారో ఉన్నత అధికారులకే తెలియాలి. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే రహదారులపై కాలనీలలో బస్తీలలో ఉన్న మ్యాన్ హోల్స్ కు మరమ్మత్తులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## యువత ఆధ్యాత్మిక సంప్రదాయాలలో పాల్గొని భక్తి, సంస్కారం,ఆచారాలను కొనసాగించాలి

- ప్రముఖ సామాజిక వేత్త : తూడి లచ్చన్న
-మల్లాపూర్ గ్రామంలో ఘనంగా "రావణ దహనం"



గంగాధర (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం, గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామ వాస్తవ్యులు, ప్రముఖ సామాజిక వేత్త,టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న శనివారం మల్లాపూర్ గ్రామంలో భక్తి, ఆధ్యాత్మికతను ప్రతిబింబించే సంప్రదాయ కార్యక్రమం,దసరా ఉత్సవాలలో భాగంగా "రావణ దహనం" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రావణ దహనం వంటి ఆధ్యాత్మిక సంప్రదాయ ఉత్సవాలు కేవలం ప్రామాణిక ఆనందం కోసం మాత్రమే కాక, మన జీవితాల్లో శ్రద్ధ, క్రమపరమైన నైతికత, మంచి ఆచారాలు, సామాజిక బాధ్యతలను పునఃప్రతిష్ఠించే అవకాశాన్ని ఇస్తాయి. యువత, గ్రామస్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని భక్తి, సంస్కారం,సామాజిక ఆచారాలను కొనసాగించాలి. మన సంప్రదాయాలు, మానవీయ విలువలు తరం నుండి మరో తరానికి చేరడం అత్యంత ముఖ్యం" అని అన్నారు. అంతేకాక,తాను గ్రామంలో సకల సామాజిక కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా ప్రజల మధ్య ఐక్యత, సానుభూతి, సామాజిక కట్టుబాటును పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నానని,ప్రతి కార్యక్రమం ఒక పాఠంగా,ప్రతి ఉత్సవం ఒక దిశానిర్దేశకంగా నిలవాలని పేర్కొన్నారు.

## నేడు బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరణ

- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు : వన్నెల రమణారెడ్డి



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)చొప్పదండి నియోజకవర్గం,బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ముఖ్య సమాచారం. చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేయదలిచిన వారు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం లభిస్తోందని కాంగ్రెస్ పార్టీ బోయినిపల్లి మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి వెల్లడించారు.

### దరఖాస్తులు స్వీకరణకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి

- **తేదీ: 5 అక్టోబర్ 2025, ఆదివారం**
- **సమయం: ఉదయం 11:00 గంటలకు**
- **స్థలం : బోయినిపల్లి మండల కేంద్రం,చెన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్**

బోయినిపల్లి మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన అభ్యర్థులు తమ దరఖాస్తు పత్రాలను పూర్తి చేసి,పేరు నమోదు చేసుకోవచ్చునని,అనంతరం ఎమ్మెల్యే నియమాల ప్రకారం ఏర్పాటయ్యే మండల ఎన్నికల కమిటీ అభ్యర్థులపై సమగ్ర పరిశీలన చేసి తుది ఎంపికను చేపడుతుందని,ఈ నేపథ్యంలో ఆసక్తి కలిగిన అభ్యర్థులు సమయానికి హాజరై దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588